


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 11 ఫిబ్రవరి 2026 | 14 పేజీలు


# పోలింగ్‌కు సర్వం సిద్ధం

- మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలకు బుధవారం నిర్వహించనున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలో పోలింగ్ జరగనున్న కరీం నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా చొప్పదండి మున్సిపాలిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు (మిగతా 2లో)

### అధికారం అడ్డం పెట్టుకొని

# ఎవ్వరిని ఇబ్బంది పెట్టలేదు



- చట్టానికి లోబడి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాం..
- ఎక్కడ అధికార దుర్వినియోగం చేయలేదు..
- బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే అధికార దుర్వినియోగం
- ధర్మపురి అభివృద్దే మా ప్రధాన అజెండా
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో

**సూర్య ధర్మపురి:**






# అందరిలోనూ.... గెలుపు ధీమా...!



- లోలోపల దిగులు...
- చివరి వరకు పోరాటం!
- నేడే ఎన్నికలు

**సూర్య, హుజూరాబాద్.**

మున్సిపల్ ఎన్నికల పోరాటం చివరి అంకానికి వచ్చింది.... బుధవారం ఉదయం నుండి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థులు అందరూ తాము గెలుస్తామనే ధీమా పైకి వ్యక్తం చేస్తున్నప్పటికీ..... లోలోపల మాత్రం దిగులు కొట్టొచ్చినట్టు కనపడుతుంది. అయినా పోటీ చేసే ప్రతి అభ్యర్థి చివరి వరకు పోరాటం చేస్తూనే ఉన్నారు.

2లో

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించండి

- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బెనిఫిట్స్‌ను తక్షణమే చెల్లించాలని కోరుతూ కేంద్ర మంత్రి (మిగతా 2లో)

## అంగన్ వాడిలలో వెక్కిరిస్తున్న ఖాళీలు..!

- గంభీరావుపేట, లింగన్నపేట ప్రాజెక్టు పరిధిలో 8 టీచర్, 16 ఆయా పోస్టులు ఖాళీ
- అంగన్ వాడిలాపై ప్రభుత్వం దృష్టి సారిస్తే మేలు

**సూర్య గంభీరావుపేట**

8లో













# అధికారం అడ్డం పెట్టుకొని ఎవ్వరిని ఇబ్బంది పెట్టలేదు

**- చట్టానికి లోబడి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాం..- ఎక్కడ అధికార దుర్వినియోగం చేయలేదు..**

**- బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే అధికార దుర్వినియోగం**

**- ధర్మపురి అభివృద్ధే మా ప్రధాన అజెండా - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

అధికారాన్ని అడ్డం పెట్టుకుని ధర్మపురిలో ఒక్కరినీ ఇబ్బంది పెట్టిన చరిత్ర మాకు లేదని, గత పదేళ్ల పాలనలో మాత్రం ప్రజలు, అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాలా గొప్పదని అంబేద్కర్ వారసులుగా ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ఏనాడు అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని మంత్రి అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో వెల్గటూరు, ధర్మపురి మండలాల్లో ఏకగ్రీవాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఎలా అణిచివేశారో అందరికీ తెలుసని మంత్రి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలపై అనేక మందిపై అక్రమ కేసులు నమోదు చేయించిన చరిత్ర కొప్పుల ఈశ్వర్ చరిత్ర అని మంత్రి అన్నారు. భారత దేశం ప్రజాస్వామ్య దేశం అయినప్పటికీ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలు కనీసం సోషల్ మీడియాలోనై భావ వ్యక్తికరణ చేసే పరిస్థితి లేదని మంత్రి అడ్లూరి అన్నారు.

**చేతి గుర్తుకు ఓటు వేయండి..**

ధర్మపురి మున్సిపాలిటీలోని 15 వార్డుల అక్కచెల్లెల్లందరూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. సేవ చేసే కౌన్సిలర్లు కావాలంటే కాంగ్రెస్‌కే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో ధర్మపురి సంపూర్తి అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ధర్మపురి మున్సిపాలిటిని అప్పగించాలని ఓటర్లకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు కుంట సుధాకర్, చిలుముల లక్ష్మణ్, 15 మంది మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# అందరిలోనూ.... గెలుపు ధీమా...!

**సూర్య, హుజురాబాద్.**

ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటినుండి రాజకీయ వర్గాల్లో ఒక రకమైన అలజడి మొదలైంది నామినేషన్ల దాఖలు చేయడం ఉపసంహరణ కార్యక్రమాల వరకు ఓ మోస్తారుగా ఉన్న రాజకీయ వేడి ఎన్నికల ప్రచారం మొదలు కావడంతో ఊపందుకుంది. అధికార పార్టీ కాంగ్రెస్ ఎలాగైనా మున్సిపాలిటీలో తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని ప్రయత్నిస్తుండగా, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్తా చాటి ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి మరింత తీసుకొని రావాలని ప్రయత్నిస్తుంది. బిజెపి సైతం తన ఉనికిని చాటుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. బుధవారం ఉదయం నుండి పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు జరగనున్న నేపథ్యంలో అభ్యర్థులు తమ గెలుపు కోసం అన్ని రకాల అవకాశాలను ఉపయోగించుకుంటున్నారు. డబ్బు, మద్యం, బహుమతులు ఇస్తూ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంతే కాకుండా ఓటు వేయాలని బతిలాడమే కాకుండా దండాలు పెడుతున్నారు. ప్రతి ఇంటికి అన్ని పార్టీల వారు వచ్చి తమకు తోచిన విధంగా ఏదో ఒకరకంగా డబ్బులను అందిస్తున్నారు. అభ్యర్థులు ఇచ్చే డబ్బు కోసం కొంతమంది ఎదురు చూస్తుండగా, మరికొంతమంది మాత్రం తమకు డబ్బులు అవసరం లేదని నిర్మొహమాటంగా అభ్యర్థులకు చెబుతున్నారు. అభ్యర్థులు మాత్రం డబ్బులు తిరిగి తీసుకోవడానికి ససేమిరా అంటూ వారికి బలవంతన అప్ప చెబుతున్నారు.

**- అందరికీ గెలుపు ధీమానే....!!**

బుధవారం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అన్ని పార్టీల అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు తాము గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పైకి వారు గెలుస్తామని చెబుతున్నప్పటికీ లోలోపల మాత్రం దిగులు తప్పడం లేదు. ప్రతి ఒక్క ఓటరు దగ్గరకు అన్ని పార్టీల అభ్యర్థులు వెళ్లి తమకే ఓటు వేయాలని ' ఒట్లు ' వేయించుకుంటున్నారు ఇంతే కాకుండా బహుమతులు డబ్బు మద్యాన్ని అప్పచెపుతున్నారు. అన్ని పార్టీల అభ్యర్థులు ఇదే రకంగా చేస్తుండడంతో ఓటర్లు ఎవరికి కనుకరిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. డబ్బులు వద్దంటే అభ్యర్థి మీరు వేరే వారికి కమిట్ అయ్యారా అనడం.... దీంతో వారితో గొడవ ఎందుకు ఇచ్చింది తీసుకుంటే సరిపోతుంది కదా అనే ఆలోచన చాలామంది ఓటర్లలో ఉంది. అభ్యర్థులు మాత్రం అన్ని ప్రయత్నాల తర్వాత ఓటర్లు ఎవరిని కనుకరిస్తారో తెలియని అయోమయంలో ఉన్నారు. పలు ఎన్నికల్లో డబ్బే ప్రధానంగా గెలుపు ఆధారపడలేదు కొన్నిచోట్ల డబ్బులు పంచని వారు కూడా విజయం సాధించిన సంఘటనలు ఉన్నాయి. దీంతో అభ్యర్థులు మాత్రం మేకపోతు గాంభీర్యంతో తాము గెలుస్తామని ప్రతి ఒక్కరితో చెబుతున్నారు. ఏది ఏమైనా ఓటర్ మనసులో ఏముందో 13న జరిగే ఓట్ల లెక్కింపునాడు తెలుస్తుందని చెప్పవచ్చు.

# జమ్మి రోడ్డుకు జాప్యం ఎందుకు?

**- మంత్రులచే రోడ్డు శంకుస్థాపన ప్రారంభం కానీ రోడ్డు పనులు.**

**- రోడ్డు నిర్మాణ జాప్యంపై గ్రామ ప్రజల ఆరోపణలు బి చోద్యం చూస్తున్న పంచాయతీ పాలకవర్గం.**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ని జమ్మి గద్దె నుండి గంగిరెద్దుల కాలనీ మీదుగా మాకుల ఎల్లమ్మ దేవాలయం వరకు సిసిఆర్ కోటి రూపాయల నిధులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణానికి 26 నవంబర్ 2024న కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క,మాజీ ఎమ్మెల్సీలు భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, టీ జీవన్ రెడ్డి,రఘోత్తం రెడ్డి,రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా ప్రతినిధులు రాష్ట్ర జిల్లా ఉన్నత అధికారులు, మండల అధికారుల సమక్షంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ కోటి రూపాయల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనకే పరిమితమై జమ్మి రోడ్డుకు జాప్యం ఎందుకని గ్రామ ప్రజలు ఆరోపణలు చేస్తుంటే నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గము చోద్యం చూస్తున్నారని గ్రామ నాయకులు శంకుస్థాపన శిలాఫలకాన్ని చూస్తూ చర్చించుకుంటున్నారు. ఇట్టి రోడ్డు వెంబడి పొలాల వద్దకు వెళ్లేందుకు ఎడ్ల బండ్లు ట్రాక్టర్లు వాహనాలు రైతులు కాలినడకన వెళ్తుంటారని అట్టి రోడ్డు వర్షాకాలంలో వర్షానికి బురద మాయమై ప్రజలు అలాగే గంగిరెద్దుల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని కోటి రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగడంతో అప్పుడు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారని కానీ రోడ్డు శంకుస్థాపనకే పరిమితమై పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు నిరాశకు గురై రోడ్డు పనులు ఇప్పట్లో జరిగేట్లు లేదని ప్రజలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు ఉన్నతాధికారులతో శంకుస్థాపనకే పరిమితమై పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామ అభివృద్ధి ఎలా సాధ్యమని నిట్టూర్పు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు రోడ్డు పనులు ప్రారంభించి ప్రజల ఇబ్బందులు తొలగిస్తే బాగుండ ని గ్రామస్తులు అంటున్నారు

## పోలింగ్‌కు సర్వం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి)**

చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు. చొప్పదండిలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించండి

**(మొదటి పేజీ తరువాయి)**

బండి సంజయ్ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి రెండు సంవత్సరాలు గడిచినా బకాయిలు చెల్లించకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులను మానసిక వేదనకు గురిచేయడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పలువురు రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, ఈ పరిస్థితులకు బాధ్యత ఎవరిదో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ దృష్టిలో ప్రాధాన్యత లేని వర్గంగా భావిస్తున్నారా అని ప్రశ్నించారు. జీవిత మలి సంధ్యలో ప్రశాంతంగా జీవించాల్సిన వృద్ధులను ఇబ్బందులకు గురిచేయడం క్షమించరానిదని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం అన్ని బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించి సగౌరవంగా పంపించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని బకాయిలన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రభుత్వం స్పందించే వరకు హైదరాబాద్ నడిబొడ్డున దీక్ష చేసేందుకు వెనుకాడబోనని కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు.

## 23వ వార్డులో లక్ష్మీ దుర్గ జోరుగా ప్రచారం

**- ఓటర్ల మన్ననలను పొందుతున్న లక్ష్మీ దుర్గ**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీలోని 23వ వార్డులో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాళిదాస్ లక్ష్మీ దుర్గ – తూర్పాటి రాజుల ప్రచారం జోరుగా చేస్తున్నారు. 23 వార్డులో బిజెపి అభ్యర్థి లక్ష్మీ దుర్గ – రాజులు ఇంటింటికి తిరుగుతూ హుజురాబాద్ పట్టణాభివృద్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని వివరిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఎలాంటి నిధులు ఇవ్వలేదని, అందువల్ల కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తే ఎలాంటి నిధులు రావని, నిధులు తెచ్చే బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. కేవలం ప్రచారమే కాకుండా పని చేసే వారిని గుర్తించాలని, రాజకీయాల్లో యువత రావాలని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు తాము రాజకీయాల్లోకి వచ్చామని, తమని ఆశీర్వదిస్తే వార్డును అభివృద్ధి చేస్తామన్నారు. 23వ వార్డులో మహిళలకు అవకాశం ఉన్నందున లక్ష్మీ దుర్గ పోటీ చేస్తుందని మీ అందరి అభిమానంతో సహకారంతో విజయం సాధిస్తామని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ తాము చేసే పనులు చెబుతున్న లక్ష్మీ దుర్గ – రాజుల పట్ల ప్రజల్లో విశ్వాసం కలుగుతుండడంతో వారి విజయం సులభం అవుతుందని రాజకీయ పండితులు అంటున్నారు. హుజురాబాద్ పట్టణంలోని 23వ వార్డులో బిజెపి విజయం తథ్యం అని సర్వేలు స్పష్టం చేస్తుండడంతో బిజెపి నాయకుల్లో సంతోషం కనబడుతుంది.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

బుధవారం 11 ఫిబ్రవరి 2026 

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ - అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు**

**- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ - పోలింగ్ కుఅన్ని ఏర్పాట్లు పూర్తి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 11వ తేదీన బుధవారం సిరిసిల్ల, వేములవాడలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిసిల్ల గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి తీసుకున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ఈసీ నిబంధనలకు మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్‌లు చెక్ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 100 మీటర్ల వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యం కల్పించామని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు అందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పీఓ డైరీ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించాలని వివరించారు. ఈ నెల 13 వ తేదీన సిరిసిల్ల, వేములవాడ సినారే కళామందిర్ లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారని వెల్లడించారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు, మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిజర్వ్ స్టాఫ్ తో కలిపి రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మంది, రెండు మున్సిపాలిటీల్లో ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేశామని వెల్లడించారు.

**- ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా...**

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి, ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా (RGI) జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్‌పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలని వివరించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, అధికారులు జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి, భారతి, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.





# పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

**- చందుర్తి ఎస్ఐ జె రమేష్**

**- ఇంటర్నెట్, సోషల్ మీడియాకు దూరంగా ఉండి లక్ష్యాలను సాధించాలి**

**- జూనియర్ కళాశాలలో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవ అవగాహన సదస్సు**

**సూర్య చందుర్తి**



విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రానున్న వార్షిక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని చందుర్తి ఎస్ఐ జె. రమేష్ సూచించారు. మంగళవారం చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన 'అంతర్జాతీయ సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ, పరీక్షల సమయం అత్యంత కీలకమైనదని, ఈ సమయంలో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రతి నిమిషాన్ని చదువుకే కేటాయించాలని కోరారు. ముఖ్యంగా సెల్ ఫోన్లు, సోషల్ మీడియా వంటి వ్యాపకాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏకాగ్రతతో చదివినప్పుడే పాఠ్యాంశాలు బాగా గుర్తుంటాయని, ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

**- టెక్నాలజీపై అవగాహన - సైబర్ భద్రత..**

అనంతరం ఈ ఏడాది థీమ్ 'స్మార్ట్ టెక్, సేఫ్ ఛాయిసెస్' గురించి వివరిస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ హెచ్చరించారు. సాంకేతికతను జ్ఞాన సముపార్జన కోసం వాడాలే తప్ప, తప్పుదారి పట్టేందుకు కాదని హితవు పలికారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే '1930' టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఎస్ఐ ఇచ్చిన సూచనలను విద్యార్థులు తూచా తప్పకుండా పాటించి, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి కళాశాలకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కార్యదర్శులతో... 15వ ఫైనాన్స్ సమ్మర్ యాక్షన్‌పై సమావేశం

**సూర్య బోయినపల్లి**



మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్, కార్యదర్శులతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ 15వ ఫైనాన్స్ యాక్షన్ ప్లాన్‌పై సమావేశం. యాక్షన్ ప్లాన్ గ్రామాల్లో నీటి (తాగునీటి) సమస్య రాకుండా వేసవి కార్యాచరణ ప్రణాళిక, నిధుల వినియోగం, నీటి సరఫరాకు అవసరమైన మరమ్మతులు, కొత్త పైప్‌లైన్ పనులకు నిధుల సద్వినియోగం. నిరంతర పర్యవేక్షణ సర్పంచ్‌లు, కార్యదర్శులు ప్రతిరోజూ నీటి సరఫరాను పర్యవేక్షించలనీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఎండి షరీఫ్ ఉద్దీన్, గ్రిడ్ ఎండి ముజాహిద్ అన్వర్, డిఈఈలు ఉమారాణి, సిహెచ్ విశ్వాన్, ఎంపీడీవో జయశీల, ఆర్ డబ్ల్యు అభిషేక్ రావు, ఎంపీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కరాటేలో ప్రతిభ కనబర్చిన కందికట్కూర్ విద్యార్థులు

**- అభినంధించిన ఎంఇఓ, సర్పంచ్**

**సూర్య ఇల్లంతకుంట**



వేములవాడలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీల్లో ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న తూటి నిత్యశ్రీ, తూటి అశ్విత, ముత్త సౌమ్య టేకు శ్రావణిలు ప్రతిభ కనబరిచి ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జి ఎంఇఓ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ చింతపల్లి విజయ, ఏఎంసి మాజీ చైర్మన్ వేణు రావులు విద్యార్థులను అభినందించారు. కరాటే టీచర్ పసుల బాలరాజు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు వున్నారు.

## ఎల్లారెడ్డిపేట పాలక వర్గానికి ఘన సన్మానం

**- నేవూరి రెడ్డి పోలీస్ పటేల్ సంఘం ఆధ్వర్యంలో...**

**సూర్య ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందుల నర్సింలు, ఉప సర్పంచ్ బంధారపు బాల్ రెడ్డితో పాటు పాలకవర్గానికి మంగళవారం నేవూరి రెడ్డి పోలీస్ పటేల్ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నేవూరి రెడ్డి పటేల్ సంఘ అధ్యక్షులు నేవూరి ప్రభాకర్ రెడ్డి, సభ్యులు నరేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, బాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

## మల్యాల గ్రామపంచాయతిలో ప్రత్యేక గ్రామసభ అవగాహన సదస్సు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మంగళవారం రోజున ఆర్‌బిఐ ఫైనాన్సియల్ లిటరసీ వీక్ 2026 లో భాగంగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మల్యాల బ్రాంచ్ స్థానిక అధికారుల సమన్వయంతో మల్యాల గ్రామపంచాయతిలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎజీయం సురేష్, మల్యాల బ్యాంక్ మేనేజర్ తిరుపతి, చందుర్తి ఎంపీడీఓ రాధా, ఎంపీవో ప్రదీప్ కుమార్ అలాగే సర్పంచ్ శారదా, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు సెక్రటరీ నరేందర్ హాజరై గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కే వై సి అప్‌డేషన్, మ్యూల్ అకౌంట్ల నివారణ, సైబర్ మోసాలపై అవగాహన, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు వంటి ముఖ్యమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

# నోటు తీసుకో... ఓటు వేసుకో...

## - పోటాపోటీగా డబ్బుల పంపిణీ - బహిరంగంగా ఓటర్లకు ఎర
## - అంత చూస్తూ అధికారుల మౌనం

**సూర్య మెట్‌పల్లి**



ఎన్నికల ప్రచారం ముగిసింది.. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు అభ్యర్థులు వ్యూహాలు రచించారు. నేడు ఎన్నికలు ఉండడంతో ప్రచారం ముగిసిన క్షణం నుంచి ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు. నగదు, వస్తు సామగ్రి పంచడంతోపాటు మద్యం, మాంసంతో విందులు ఏర్పాటు చేస్తున్నారు. నోటు తీసుకో.. ఓటు వేసుకో.. అని బహిరంగంగానే కోరుతున్నారు.

**- పోటాపోటీగా డబ్బుల పంపిణీ..**

అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు విచ్చల విడిగా డబ్బులు పంచుతున్నారు. జనరల్ స్థానాలు ఉన్న వార్డుతోపాటు పోటీ తీవ్రంగా ఉన్న చోట ఓటరు నాడిని బట్టి ఆ ఓటు ఎవరికి పడుతుందో గ్రహించి పోటా పోటీగా డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ఒకరు ఓటరుకు రూ. 500 ఇస్తే.. మరొకరు రూ.వెయ్యి, ఇంకొకరు రూ.2వేలు పంచుతున్నాడు. ఒక వార్డులో అధికార పార్టీకి చెందిన అభ్యర్థి అత్యధికంగా ఓటుకు రూ. 3 వేలు పంచడమే కాకుండా మద్యం కూడా పంపిణీ చేసినట్లు చర్చించుకుంటున్నారు.

**- బహిరంగంగా పంపిణీ చేస్తున్న అభ్యర్థులు...**

ఓటర్లను ఆకర్షించేందుకు డబ్బులు పంచకూడదనే నిబంధన ఉన్నప్పటికి అధికార పార్టీకి చెందిన అభ్యర్థులం.. మమ్మల్ని ఎవరూ పట్టించుకుంటారు అనే ధీమాతో కొందరు అధికార పార్టీ అభ్యర్థులు బ్యాగులు చేతిలో పట్టుకొని మరీ బహిరంగంగానే డబ్బులు పంచుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఓ వార్డుకు చెందిన, ఇటీవల పార్టీలో చేరి టికెట్ దక్కించుకున్న అధికార పార్టీ అభ్యర్థి ఒకరు బహిరంగంగానే పంచినట్లు చర్చించుకుంటున్నారు. కొన్నిచోట్ల ఓటర్లు ఎక్కువగా ఉన్న కుటుంబాలకు టీవీ, రిఫ్రిజిరేటర్ తో కొన్ని కొన్ని నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసి అందించినట్లు సమాచారం.ఇదంతా అధికారులకు తెలిసిన చూస్తూ ఉండిపోయారు అని పలువురు చర్చించుకుంటున్నారు.

# మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం రోజున మెట్‌పల్లి, కోరుట్ల జగిత్యాల పట్టణాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన బాధ్యతల పంపిణీ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన లాజిస్టిక్స్, బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని ఎన్నికల సిబ్బంది కి ఏర్పాటు చేసిన భోజనాలను స్వయంగా పరిశీలించారు. వంట భోజనాల ప్రదేశంలో పరిశుభ్రత పాటించాలని, రుచికరమైన వంటలు ఎన్నికల సిబ్బందికి అందించాలని ఆదేశించారు. భోజనాల అనంతరం ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లకు ఎన్నికల సామాగ్రి తో ఏర్పాటు చేసిన బస్సుల్లో సమయానికి చేరుకోవాలని, అధికారులు ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 5 మున్సిపాలిటీలైన జగిత్యాల, ధర్మపురి, రాయికల్, కోరుట్ల మరియు మెట్ పెల్లి లలో మొత్తం 136 వార్డులుండగా, 2,31,627 మంది ఓటర్లు కలరు. ఇందుకోసం మొత్తం 379 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 455 మంది పోలింగ్ అధికారులు, 455 మంది సహాయ అధికారులు, 1637 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి విధులు కేటాయించామని తెలిపారు. అన్ని కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ ఉంటుందని పోలింగ్ సరళిని కలెక్టరేట్ నుంచి నేరుగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. 24 గంటలపాటు టోల్ ఫ్రీ 96662 34383 ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి, కోరుట్ల, జగిత్యాల మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు శ్రీనివాస్,జీవాకర్ రెడ్డి,మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్‌లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

## - చెట్టును ఢీకొన్న స్కూల్ బస్

**సూర్య మల్లాపూర్**



బైక్ ను తప్పించబోయి స్కూల్ బస్ చెట్టుకుని ఢీ కొట్టిన ఘటన మండలంలోని ఓబులాపూర్ గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ విజయ సాయి ప్రైవేట్ హై స్కూల్ కి చెందిన బస్ మల్లాపూర్ మండల విద్యార్థులను ఇళ్లకు చేరవేస్తున్న క్రమంలో ఓబులాపూర్ శివారులో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో బస్సు చెట్టును ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈ ఘటనలో కొత్త ధాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన హనీష్, లావన్ని విద్యార్థులకు గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే బాలుడిని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం తప్పటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# నేడు వేతనంతో కూడిన సెలవు

## - సహాయ కార్మిక కమిషనర్ సురేంద్ర కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలోని దుకాణములు, సంస్థలు, ఫ్యాక్టరీలు, వ్యాపార, వాణిజ్య సంస్థల యజమానులందరు జిల్లాలోని మున్సిపాలిటి ఎన్నికలకు తమ ఓటు హక్కు వినియెగించుకొనుటకు ఆయా మున్సిపల్ పరిధిలో పని చేయు కార్మికులకు దుకాణములు, సంస్థల చట్టం 1988, సెక్షన్ 31 సబ్సెక్షన్ (2) ప్రకారం వేతనంతో కూడిన ఒక రోజు సెలవును మంజూరు చేయాలని జగిత్యాల సహాయక కార్మిక కమిషనర్ సురేంద్ర కుమార్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉత్తర్వులను ఎవరైనా యజమానులు ఉల్లంఘించినచో దుకాణములు, సంస్థల చట్టం 1988, ప్రకారం తగు చర్యలు తీసుకోబడుతుందని సహాయక కార్మిక కమిషనర్ పేర్కొన్నారు.

# మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

## - ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్

**సూర్య, రాయికల్**



మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు అన్నారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాయికల్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్,సుదామారావు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియతో పాటు అక్కడే ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు.పోలింగ్ సామాగ్రి తీసుకువెళుతున్న అధికారులతో, ఉద్యోగులతో మాట్లాడారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలని, ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు పోలింగ్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో స్పెషల్ ఆఫీసర్లు గౌతమ్ రెడ్డి, మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడివో చిరంజీవి, మండల విద్యాధికారి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షుడుగా రవి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం జగి త్యాల జిల్లా శాఖ నూతన జిల్లా అధ్యక్షుడిగా జోగ రవి, ప్రధాన కార్యదర్శిగా దాసరి రామస్వామి ఎన్నుకున్నారు.ఇప్పటి వరకు జిల్లా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వ హించిన ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు మహేష్,ప్రధాన కార్యదర్శి మహిపాల్ సేవలను గుర్తించిన ఫోరం వారిని రాష్ట్ర కార్యదర్శులుగా పదోన్నతి కల్పించినట్లు జిల్లా అధ్యక్షుడు రవి తెలిపారు. జిల్లా స్థాయిలో ఫోరం బలోపేతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సబ్జెక్టు పరంగా ఉపాధ్యాయుల నైపుణ్యాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొని నూతన రాష్ట్ర స్థాయికి ఎన్నికైన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన జిల్లా ఎన్ సి డి ప్రోగ్రామ్ అధికారి

**సూర్య మెట్‌పల్లి రూరల్**



మండలంలోని జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్ సి డి) ప్రోగ్రామ్ అధికారి డా. రాజేందర్ రెడ్డి అధికారికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత మెడికల్ ఆఫీసర్లు డా.ఎల్లాల అంజిత్ రెడ్డి, డా.టి.శివానీ పాల్గొన్నారు. తనిఖీ సందర్భంగా ఎన్ సి డి కార్యక్రమానికి సంబంధించిన అన్ని రిజిస్టర్లు, రికార్డులు, ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పరామితులను ఆయన సవివరంగా పరిశీలించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్ స్క్రీనింగ్,కేసుల నమోదు,ఫాలోఅప్ విధానం, రిఫరల్ సేవలు, ఔషధాల నిల్వ మరియు వినియోగం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు,ప్రామాణిక కార్యాచరణ విధానాల (ఎస్ఓపిఎస్) ప్రకారం అన్ని ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేయాలని, రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర వైద్య సేవలు అందేలా బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 11 ఫిబ్రవరి 2026




# ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**సూర్య - సుల్తానాబాద్**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలి పారు. సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్షలి మాట్లాడుతూ అర్బన్ లోకల్ బాడీస్ కు రెండవ సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరుగుతున్నాయని, మన జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు, రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు పోలింగ్ నిర్వ హించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సంబంధిత మున్సిపాలిటీలలో ఏర్పాటు చేశామని, ప్రతిచోట పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సామాగ్రిని ప్రశాంతంగా తీసుకుంటున్నట్లు




తెలిపారు. రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహాయించి జిల్లాలోని మిగిలిన 123 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయని, దాదాపు 470 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ప్రతి పోలింగ్ కేంద్రం నందు వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్,సంబంధిత తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సర్వం సిద్ధం

## - స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

## - జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ

**సూర్య-గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్‌లకు బుధవారం జరగబోయే పోలిం గ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేయగా, పోలీ సులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ నగర పాలక సంస్థ వార్డు సభ్యు లను ఎన్నుకోవడానికి నిర్వహిస్తున్న ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగిం చుకోవాలని కోరారు. పట్టణంలోని శారద నగర్ లోని ఒక పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూ షన్, రిసెప్షన్ సెంటర్‌లో మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె దగ్గరుండి చేపట్టారు. ఒక టవ డివిజన్ మినహా మిగిలిన 59 డివిజన్‌లలో 272 పోలింగ్ కేంద్రాల్లో బుధవారం ఉదయం 7



గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. సుమారు 750 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కేంద్రాలలో పని చేయడానికి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు కలిపి దాదాపు 1500 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగు నీరు, మరుగు దొడ్లు తదితర కనీస వస తులు ఏర్పాటు చేయడం జరిగిందని, నడవలేని వారి కోసం చక్రాల కుర్చీలు, సహాయ పడడానికి వాలంటీర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ కూడా అందుబా టులో ఉంటాయని, ఎన్నికల నిర్వహణ ప్రశాం తంగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. బుధవారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్ లలో జరగనున్న పోలింగ్ లో 1,79,624 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనుండగా ఇందులో 89,743 పురుషులు, 89,851 మంది స్త్రీలు, 30 ఇతర ఓటర్లు ఉన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

## - సర్పంచ్ వివాహ దినోత్సవ సందర్భంగా...

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు వివాహ దినోత్సవ వేడు కలు, సీనియర్ జర్నలిస్ట్ పివీరావు జన్మదిన వేడుకలు గ్రామంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 10 మంది పారిశు ద్ధ్య కార్మికులకు, ఉద్యోగులకు, ఐదుగురు నిరుపే దలకు ఉచితంగా నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరి గింది. సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తా వద్ద రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వీరిరువురిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో పాత్రికేయులు బుర్ర తిరుపతి, కాపర్తి వెంకటేష్, కొండ్ర సుకుమార్, చిందం రమేష్, నల్లూరి లింగయ్య, చింతం కిరణ్, చిలుక



సురేష్, పోలు మధుకర్, జ్యోతుల ప్రవీణ్, మల్యాల రమేష్, బొల్లపెల్లి సాయికుమార్, గాజు రఘుపతి, దొంతుల మణికంఠ, మీసేవ మహేం దర్, సుంకే ప్రవీణ్, రిటైర్డ్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఇసుగాల లక్ష్మీనారాయణ, గౌతం శంకరయ్య, ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రెడ్డి రమేష్, రత్నాపూర్ లో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, తన్నీరు ప్రదీప్, పత్తి దామోదర్, సందవేన కుమార్,



కొండ అంజన్న, బోగే సతీష్, నగునూరి సతీష్, సోమారపు కనకయ్య, మెడ గొండ తిరుపతి, కొవ్వూరి శ్రీకర్, అమరగొండ శ్రీనివాస్, పీట్ల శేఖర్, దండే తిరుపతి, గుమ్మడి ప్రసాద్, కట్టికోల ఓదెలు, సెంటినరీ కాలనీ లోని రామాలయం, సాయిబాబా దేవాలయంలో పూజా రులు గోవర్ధనగిరి వేణుమనోహరచార్యులు, గోవర్ధనగిరి శ్యామసుందరచార్యులు, వాలీ బాల్ టీం సభ్యులు డా.బొద్దుల జగన్, రొద్ద శ్రీనివాస్, బుడిగె శ్రీధర్, బుర్రుగు రాజు, బుద్దుల రవీందర్, ఆవునూరి శ్యామ్, దేవ శ్రీనివాస్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, అభివృద్ధిలో శ్రీరాంపూర్ గ్రామం అగ్రగామిగా నిలవాలి

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



పరిశుభ్రతల అభివృద్ధిలో మన గ్రామం ముందంజలో ఉండాలని శ్రీరాం పూర్ సర్పంచ్ బంగారు రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ గ్రామ ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ పరిశుభ్రంగా ఉండడానికి పాలకవర్గం కృషి చేస్తున్నదని మన గ్రామం సంపూర్ణ పరిశుభ్ర గ్రామంగా పేరు రావాలంటే దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ప్రతి కుటుంబం దీనిని పాటిస్తే మనం అను కున్న లక్ష్యాన్ని చేరుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహించ డం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి సుధాకర్, పాలకవర్గం ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ గడ్డం వంశీ జన్మదిన వేడుకలు

**సూర్య, ఓదెల**

పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికా ర్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంశీ ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు, ఎంపీ వంశీ కృష్ణ నాయకత్వంలో పెద్దపల్లి జిల్లాని అభివృద్ధి పథంలో మల్లన్న దీవెనలతో ముందు ఉంచాలని కోరుకున్నారు. యువ నాయకుడుగా పెద్దపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. స్థానిక నాయకులతో కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కోఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు రుణాలపై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాగినేడు గ్రామ సర్పంచ్ సోమకుమార్ అన్నారు. మంగళవారం మండలం లోని రాగినేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెద్దపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ మరియు ఆర్.బి.ఐ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ సోమకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు. బ్యాంక్ మేనేజర్ నితిన్ కుమార్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ అపరి చితులకు ఓటిపిలు, బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పకూడదని వివరించారు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**- రైతులకు అవగాహన..**

రైతులు బ్యాంకుల ద్వారా పొందే రుణ సదుపాయాలు, ప్రభుత్వ పథకాలపై అప్పన్నపేట సీఈఓ తిరుపతి మరియు వారి సిబ్బంది రైతులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది, గ్రామ వార్డు సభ్యులు మరియు అధిక సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పురపాలక ఎన్నికల నేపథ్యంలో

# కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

## - స్వేచ్ఛ, నిష్పాక్షికంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యం
## - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో బుధవారం జరగబోయే పురపాలక ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మునిసిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్య విలువలకు అద్దం పట్టేలా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యంగా తమ పోలీసులు సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. పోలింగ్ ప్రక్రియపై పూర్తి నియంత్రణతో పాటు చట్టసువ్యవస్థల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. ఓటర్లు ఎలాంటి ఒత్తిడులు, ప్రలోభాలు, అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నామని, ప్రతి ఓటరికి భద్రతతో కూడిన స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. పెద్దపల్లి జోన్ పరిధి లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలలో పోలింగ్ జరుగుతుందని, పెద్దపల్లి జిల్లాలో 407 పోలింగ్ కేంద్రాలు, 126 పోలింగ్ లొకేషన్లు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మంచిర్యాల జోన్ పరిధి లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్ పల్లి, బెల్లంపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలలో ఎన్నికలు జరుగుతున్నాయని, మంచిర్యాల జిల్లాలో 444 పోలింగ్ కేంద్రాలు, 128 పోలింగ్



లొకేషన్లు ఉన్నట్లు చెప్పారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 851 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 513 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 338 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల పోలింగ్‌కు ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాల అనంతరం ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి జోన్ పరిధిలో 5 ప్రాంతాల్లో, మంచిర్యాల జోన్ పరిధిలో 4 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద 24/7 నిరంతరం నిఘా కొనసాగిస్తూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా అక్రమంగా నగదు కలిగి ఉన్న వారిపై రెండు కేసులు నమోదు చేసి రూ. 2,58,000 నగదు సీజ్ చేయగా, లిక్కర్ కు సంబంధించి 105 కేసులు 787.85 లీటర్ల మద్యం సీజ్ చేయగా దాని విలువ రూ. 5,88,827.50 ఉంటుందని చెప్పారు. గంజాయికి సంబంధించి 4 కేసు ల్లో 2,100 గ్రాములు గంజాయి సీజ్ చేయడం జరిగిందని, పిడిఎస్ బియ్యంకు సంబంధించి 3 కేసుల్లో 3.5 క్వింటాళ్లు పిడిఎస్ బియ్యం సీజ్ చేసినట్లు తెలిపారు. మొత్తం 135 కేసుల్లో 282 మందిని బైండోవర్ చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గన్ లైసెన్స్ కలిగిన 21 మంది తమ ఆయుధాలను డిపాజిట్ చేయగా, 1 లైసెన్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగిందని, 47 గన్ లైసెన్సులు బ్యాంకులకు సంబంధించినవి ఉన్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు డీసీపీలు, ఒక అడిషనల్ డీసీపీ, ఏడుగురు ఏసీపీలు, 28 మంది సీఐలు, 86 మంది ఎస్ఐలు, 596 మంది ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు/కానిస్టేబుళ్లు, 195 మంది హోంగార్డులు, 122 మంది ఆర్మ్ సిబ్బంది, 95 మంది క్యూఆర్‌టి టీమ్స్, 69 రూట్ మొబైల్ పార్టీలు, ఇతర సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు.

---

### టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో

# ఈపీఎఫ్ కార్యాలయం ముందు ధర్నా

**సూర్య కరీంనగర్**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా యునైటెడ్ యాక్షన్ కమిటీ ఆఫ్ ఈపీఎస్ పెన్షనర్స్ అసోసియేషన్స్ పిలుపుమేరకు ఈరోజు కరీంనగర్ పట్టణంలోని ఈపీఎఫ్ కార్యాలయం ముందు ఈపీఎస్ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కొరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరము ఈపీఎఫ్ కార్యాలయము కమిషనర్ మొహమ్మద్ పసి ఉద్దీన్ గారికి వినతిపత్రము అందించినారు ఈ సందర్భంగా టా ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ రోజురోజుకు నిత్యవసరాల ధరల పెరుగుదల దృష్ట్యా దుర్భరమైనటువంటి జీవితాన్ని గడుపుతున్న ఈపీఎస్ 95



పెన్షనర్స్ కు కనీస పెన్షన్ పే 9,000 రూపాయలు అమలు చేసి డిఏను విడుదల చేయాలని అదేవిధంగా 2014లో ఈ 609 ద్వారా చేసిన పెన్షన్ వ్యతిరేక తీర్మానాన్ని రద్దు పరచి గరిష్టంగా 15000 కాకుండా అర్హత గల ఈపీఎస్ పెన్షనర్స్ కు గరిష్ట పెన్షన్ చెల్లించాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు మానవతా దృక్పథంతో ఈపీఎస్ పెన్షనర్స్‌కు ఉచిత వైద్యంతో పాటు రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతూ పెన్షన్ నిధులను ప్రైవేటీకరించడాన్ని నిలుపుదల చేయాలన్నారు ధర్నా కార్యక్రమంలో టా ప్ర కరీంనగర్ జిల్లా కోశాధికారి ఇరువంటి తిరుమలయ్య ఉపాధ్యక్షులు పుల్లెల మల్లయ్య నల్ల ప్రభాకర్ రెడ్డి బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి రాజమౌళి ఈపీఎఫ్ బాధ్యులు ఏపీ జయరాజ్ ఆర్ గోపాల్ రావు ఎం కిష్టయ్య టీ పోచమ్మల్లు ఏ రకీత్ ఎం ఎం ఏ బేగ్ ఏ మోహన్ రెడ్డి ఎం సుదర్శన చారి ఎల్ బుచ్చయ్య ఎండి అబిద్ ఉస్మాన్ ఎండి ఈ ప్రసాద్ హమీరుద్దీన్ ఎస్ అశోక్ రావు వై రాంరెడ్డి బి మొగిలి జె లక్ష్మయ్య ఐ సుదర్శన్ చారి ఓదెలు తదితరులు పాల్గొని విజయవంతము చేసినారు.

---

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీకి జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ఎన్నికల అధికారులు ఎన్నికల సంఘం రూపొందించిన నియమాల వారి ప్రకారం నిర్వహించాలన్నారు. ఎన్నికల అధికారులు తప్పనిసరిగా తాము పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందు అన్ని




పత్రాలు ఉన్నాయో లేవో సరి చూసుకోవాలని అన్నారు. బుధవారం ఎన్నికలు ప్రారంభించే ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ప్రిసైడింగ్ అధికారులు రూట్ ఆఫీసర్లు ఎన్నికల సక్రమ నిర్వహణ కోసం కృషి చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లోని పోలింగ్ అధికారుల వద్దకు వెళ్లి వారికి అధికారులు ఇచ్చిన పత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా ఎన్నికలు నియమ, నిబంధనల ప్రకారం జరగడానికి అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, తహశీల్దార్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ఏవో భూమి రెడ్డి, మాస్టర్ ట్రైనర్ మాధవ రావు, మేనేజర్ భూపాల్ రెడ్డి, అశ్విని గాంధీ తదితరులు పాల్గొన్నారు.

---

## దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశవ్యాప్తంగా ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ డి కొమురయ్య, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య లు పిలుపునిచ్చారు. అడ్రియాల గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 4 కోడ్లను వెంటనే రద్దు చేయాలని, బొగ్గుతో పాటు ఇతర ప్రభుత్వ రంగ సంస్థలలో విదేశీ, స్వదేశీ పెట్టుబడులను తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వ నేతృత్వంలోనే భారీ పరిశ్రమలు, చిన్న మధ్యతరగతి పరిశ్రమలు కొనసాగాలని, తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని, పర్మినెంట్ కార్మికులతో బొగ్గు ఉత్పత్తి చేయాలని, హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తక్షణమే నిర్మించాలని, కార్మికుల స్వంత ఇంటి కల ఆకాంక్షను తక్షణమే నెరవేర్చాలని, పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగులకు తక్షణమే నియామకాలు చేపట్టాలని, ప్రతి నెల మెడికల్ బోర్డు కొనసాగించాలని, కారుణ్య నియామకాల ద్వారా డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి, ఫిట్ సెక్రటరీ గంగాధర్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సాయికృష్ణ, ఫిట్ సెక్రటరీ మందల కొమురయ్య, సర్వన్, సిఐటియు ఎద్దు కుమార్, వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి వివి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ యూనియన్ల నాయకులు, కార్యకర్తలు, కార్మిక సోదరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్ ఆధ్వర్యంలో గ్రామ సభలో భాగంగా బ్యాంకు కేవైసీ ఉపయోగాలు, సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం. సంతోష్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు కూడా సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా బ్యాంకు యొక్క రుణాలు సరైన టైంలో చెల్లించాలని బ్యాంకు యొక్క రుణాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆశ వర్కర్, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘం అధ్యక్షులు, బ్యాంకు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పొలంలోకి దూసుకెళ్లిన కారు

**- ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు**

**సూర్య కోనరావుపేట**



కారు అదుపు తప్పి పొలంలో బోల్తా పడగా ప్రభుత్వ ఉపాధ్యాయుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ శివారులో మంగళవారం జరిగింది. నిమ్మపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కృష్ణ ప్రసాద్ సిరిసిల్ల నుంచి పాఠశాలకు వెళ్తుండగా అకస్మాత్తుగా కారు అదుపు తప్పి పొలం లో బోల్తా పడగా, కారులో ఉన్న ఉపాధ్యాయునికి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు.

## మండల కేంద్రంలో కోతుల బీభత్సం..

**- అధికారులు స్పందించి వెంటనే కోతుల బెడద నుంచి విముక్తి పొందేలా చూడాలి**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో కోతుల బీభత్సంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇంటి పైకప్పు తొలగిస్తున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. పాలకవర్గ సిబ్బంది అధికారులు స్పందించి వెంటనే కోతుల బెడద నుంచి విముక్తి పొందేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఓటరు దేవుళ్లకు నోట్లతో అభిషేకం

**- ఓటుకు 2000 నుండి 8 వేల వరకు చదివింపులు**

**- 30 కోట్లు దాటిన అభ్యర్థుల మొత్తం ఎన్నికల ఖర్చు**

**- ఉపఎన్నిక తీసుకువచ్చిన ఆకర్షణ - లాభసాటిగా కనిపిస్తున్న రాజకీయ వ్యాపారం**

**సూర్య జమ్మికుంట**

బుధవారం జరుగుతున్న జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల కోసం వారం రోజుల పాటు తీవ్రంగా జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఆకట్టు కోవడానికి బరిలో ఉన్న అభ్యర్థులు అన్ని రకాల పద్ధతులు పాటించారు దండాలు ప్రదక్షిణలు నమస్కారాలు అర్థింపులు అర్చనలు పాదాభి వందనాలు చేశారు చివరి ప్రయత్నంగా ఓటరు దేవుళ్ళకు కరెన్సీ నోట్లతో కనకాభిషేకం పూర్తి చేసి తమకె ఓటు వేసి ఆశీర్వదించాలని వేడుకు న్నారు.

**- ఓటరు దేవుని ప్రసన్నం కోసం పాట్లు..**

పట్టణంలోని 30 వార్డులలో కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీ అభ్యర్థులు ప్రధానంగా పోటీలో ఉన్నప్పటికీ కొన్ని వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ జనసేన అభ్యర్థులు కూడా తమ ఉనికిని చాటారు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడా నికి సాంప్రదాయబద్ధంగా విందులు వినోదాలు మద్యం సరఫరా కాకుండా బియ్యంతో పాటు కుక్కర్లు మిక్సీలు అవసరమైన చోట టీవీలు ఫ్రిజ్జులు వాషింగ్ మిషన్లు కూడా సమర్పించు కున్నారు అన్ని పార్టీల అభ్యర్థులు చివరి ప్రయ త్నంగా ఓటు విలువకు లెక్క గట్టి 2000 నుండి 8 వేల వరకు తమ శక్తి మేరకు ఓటర్ దేవుళ్లకు కానుకగా సమర్పించారు అభ్యర్థులు సమర్పించిన నగదు కానుకలే ఒక్కో వార్డులో 50 లక్షల నుండి కోటి రూపాయలు దాటింది జమ్మికుంట పట్టణంలో 30 వార్డుల్లో మొత్తం ఎన్నికల ఖర్చు సుమారు 40 కోట్లు దాటిందని అంచనా..

**- హుజురాబాద్ ఉప ఎన్నిక తీసుకువచ్చిన ఆకర్షణ**

1983లో ఇండియా క్రికెట్ వరల్డ్ కప్పు




సాధించింది దీంతో దేశవ్యాప్తంగా క్రికెట్ క్రీడ పట్ల యువకులకు పిల్లలకు ఆసక్తి పెరిగింది అన్ని ఆటలు వదిలి అందరూ క్రికెట్ ఆట వైపే మల్లడంతో క్రికెట్ లో ఇండియా తలరాత మారింది అదే పద్ధతిలో హుజురాబాద్‌లో ఈటెల రాజేందర్ రాజీనామా వల్ల జరిగిన ఉప ఎన్నిక ప్రభావం తో నియోజకవర్గ ప్రజాప్రతినిధుల తలరాత మారింది ఆ సమయంలో ప్రజా ప్రతి నిధులకు వద్దన్నా లక్షలాది కోట్లాది రూపాయల డబ్బు రావడంతో అప్పటినుండి అందరి దృష్టి రాజకీయ ల వైపు మళ్ళింది అన్ని వ్యాపారాల కంటే రాజకీయ వ్యాపారమే బాగుంది అనుకునే వారి సంఖ్య పెరిగి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కూడా ఆ ప్రభావం కనబడింది ప్రస్తుతం జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలో రాజకీయ నాయకులే కాకుండా వివిధ వ్యాపా రాలు చేసే వ్యక్తులు డాక్టర్లు ప్రైవేటు ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు కూడా ఆసక్తి కనబరిచారు సంవత్సరానికి 36 లక్షల ఆదాయం ఉన్న ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి కూడా ఎన్నికల బరిలో దిగడా నికి ప్రయత్నించిగా బంధువులు తీవ్రంగా మందలించడంతో పోటీ నుండి తప్పుకున్నాడు హుజురాబాద్ నియోజకవర్గం లో రాజకీయ పదవులపై ఆకర్షణ ఏ విధంగా ఉందో తెలుసు కోవడానికి ఇది ప్రత్యక్ష ఉదాహరణ కొత్తగా



వచ్చిన వారంతా రాజకీయ నాయకులతో పోటీ పడి ప్రధాన రాజకీయ పార్టీల నుండి టికెట్లు సాధించి బరిలో దిగారు.

**- రాజకీయ జూదానికి తెర తీసిన అభ్యర్థులు**

ఒక్కసారి కౌన్సిలర్ పదవిలో కూర్చుంటే చాలని కొత్తగా పోటీ పడేవారు..కూర్చున్న కుర్చీని వదల ద్దని పదవి మజా తెలిసిన మాజీలు ఎన్నికల బరిలో దిగారు ఇప్పుడు చేస్తున్న ఖర్చు ఎలాగైనా రాబట్టుకోవచ్చు అన్న ధీమాతో కొందరు అభ్య ర్థులు తమ శక్తికి మించి ఖర్చు చేశారు సీటులో కూర్చున్నాక చైర్మన్ ఎన్నిక నుండి ప్రారంభమైన ఆదాయం ఐదేళ్లపాటు నిరంతరంగా ఉంటుందని సమాజంలో హోదా గల రాజకీయ పదవి తో పాటు పైరవీలు కాంట్రాక్టులు ఇంటి పర్మిషన్లు ఎమ్మెల్సీ ఎన్నికల నజరాణాలు ఇలా ఏదోరకంగా తాము ఖర్చు చేసిన సొమ్ము తిరిగి సంపాదించు కోవచ్చని ధీమాగా ఉన్నారు రాజకీయాన్ని వ్యాపా రంగా భావించి భారీ ఖర్చు చేసిన అభ్యర్థులు నిజానికి రాజకీయ జూదానికి తెర తీశారు వారు అనుకున్న విధంగా ఎన్నికల ఫలితాలు రాకపోతే ఎన్నికల్లో చేసిన ఖర్చు అంతా జూదంలో పోగొ ట్టుకున్న సొమ్ములా మారడం ఖాయం...

## మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - చొప్పదండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

**సూర్య చొప్పదండి**

పురపాలక సంఘం ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించి మాట్లాడారు. 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా చొప్ప దండి మున్సిపాలిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూ షన్ సెంటర్ ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు.




ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్య లు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిష న్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనా ల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు. చొప్పదండిలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలిం చారు. నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరిం చాలని అన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించు కునేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ టి మనోహర్ సీఐ ప్రదీప్ కుమార్ మండల తహసిల్దార్ నవీన్ కుమార్ ఎస్సై నరేష్ రెడ్డి ఎంపీడీవో వేణుగోపాల్ రావు ఎంఈఓ పి మోహన్ మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి కుమార్ హల్ చల్

**- గెలుపు ధీమాలో బుర్ర కుమార్**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీలోని 28వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుర్ర కుమార్ విస్తృతంగా ప్రచారం చేస్తూ హల్ చల్ చేస్తుండడం తో ప్రజలు ఆయన గెలుపు ఖాయమని భావిస్తున్నారు. బుర్ర కుమార్ 28వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా ఏసి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను వేడ ుకుంటున్నారు. వికాస్ నిజమైన ప్రజాసేవకుడిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరుతున్నారు. పదవుల కోసం కాదు... తాను ప్రజాసేవ కోసం వచ్చానని వార్డులోని అన్ని వర్గాల ప్రజల మద్దతుతో తాను విజయం సాధిస్తానన్నారు. ఇప్పటికి వార్డులోని ప్రజలందరిని కలిసి వివరించానని అన్నారు. పార్టీలు కాదు.... ప్రజల సమస్యలు పరిష్కరించే వ్యక్తుల అవస రమని ఆయన వివరిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్న ప్రజా అవస రాలు తీర్చడం కోసం ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చే పరిమితి ఉండాలని, సత్తా ఉండాలని ఆయన ప్రజలకు వివరిస్తు న్నారు. కుమార్ ప్రచారంతో ప్రజలు సైతం కష్టపడే వారిని గెలిపించాలని భావనలో ఉన్నారు. విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న కుమార్ ప్రజల ఆకట్టుకుంటుం డడంతో ఆయన గెలుపు సులువు అవుతుందని పరిశీలకులు అంటున్నారు.




## కరీంనగర్‌లో బీజేపీ తిరుగులేని శక్తి అవుతుంది

**- బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేస్తుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ప్రజల్లో బీజేపీకి విశేష మద్దతు ఉందని, గత పార్ల మెంట్ మరియు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కార్పొ రేషన్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని బల్దియాపై కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పట్టణ ప్రజల్లో అసంతృప్తి ఉందని, గత ఎన్నికల్లో శూన్య స్థానాలు గెలిచిన పార్టీ ఇప్పుడు అధిక స్థానాలు గెలుస్తామని చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్-ఎంఐఎం మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపిస్తూ, బీఆర్ఎస్‌కు ఓటు వేయడం ప్రయోజనం ఉండదన్నారు. కరీంనగర్ అభివృద్ధి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంతోనే సాధ్యమని పేర్కొంటూ, నగర భవిష్యత్తు కోసం బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.

## ప్రణాళికతో చదివితే ఉత్తమ మార్కులు సాధించవచ్చు

**సూర్య గంగాధర**



ప్రతి విద్యార్థి ప్రణాళికబద్దంగా చదివితే ఉత్తమ మార్కులు పొందవచ్చునని రిటైర్డ్ ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి అన్నారు. గంగాధర మండల కేంద్రం లోని వివేకానంద విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు ఆధ్వర్యంలో హౌ టూ లెర్న్ హౌ టూ గెట్ అనే అంశంపై మోటివేషన్ క్లాస్ నిర్వహిం చారు. విద్యార్థులు గెలవాలనే తపన ఉంటే తనను ఓడించే శక్తి ప్రపంచం లో ఏదీ లేదన్నారు ఈ విధంగా ఉత్తమ మార్కులు సాధించడానికి దిశా నిర్దేశాలను సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, డైరెక్టర్ అనంతరెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఉపా ధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, లైన్స్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## ఈ నెల 20 వరకే పత్తి కొనుగోలు

**- ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎల్ రాజేశ్వరి**

**సూర్య చొప్పదండి**

పత్తి కొనుగోలను ఫిబ్రవరి 20 వరకే సీసీఐ కొనుగోలు చేస్తుందని చొప్ప దండి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎల్ రాజేశ్వరి తెలిపారు. 2025-26 సంబంధించి పత్తి కొనుగోలను సిసిఐ చేయనుం దని, ఈ కొనుగోలను ఈ నెల 20లోగానే కొనుగోలు చేస్తారని పేర్కొ న్నారు, పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని క్రయ విక్రయాలు జరుపుకోవాలని సూచించారు.

## పారమిత హెరిటేజ్ సీబీఎస్ఈ స్కూల్‌లో ఘనంగా "మైత్రేయ" వీడ్కోలు

**సూర్య కరీంనగర్**

పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ సీబీఎస్ఈ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన "మైత్రేయ" వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ప్రసాద్ రావు జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉపా ధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించా లని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ప్రిన్సి పల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగన్ వాడిలలో వెక్కిరిస్తున్న ఖాళీలు..!

## - గంభీరావుపేట,లింగన్న పేట ప్రాజెక్టు పరిధిలో 8టీచర్, 16 ఆయా పోస్టులు ఖాళీ

## - ఉన్నతాధికారులకు నివేదికలు అందించిన ఐసీడీఎస్ సూపర్ వైజర్లు

## - ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన భర్తీ చేయడం లేదనే విమర్శలు

## - అంగన్ వాడిలాపై ప్రభుత్వం ద్రుష్టి సారిస్తే మేలు

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని గంభీరావుపేట - లింగన్నపేట రెండు సెక్టార్ల పరిధిలో మొత్తం 54 అంగన్ వాడి కేంద్రాలు ఉన్నాయి. రెండు సెక్టార్ల పరిధిలో 8అంగన్ వాడి టీచర్,16ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంగన్ వాడీలలో ఏళ్ల తరబడి టీచర్, ఆయా పోస్టులు భర్తీకి నోచుకోక ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా అంగన్వాడీల పై దృష్టి సారించడం లేదనే విమర్శలు ప్రజల నుండి తలెత్తుతున్నాయి. ఖాళీలను భర్తీ చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

**- ఏళ్లుగా వెక్కిరిస్తున్న ఖాళీలు**

గంభీరావుపేట సెక్టార్ పరిధిలో రెండు టీచర్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. ముస్తఫా నగర్01,సముద్రా లింగాపూర్ 1 ఆయాల పోస్టులు 8 ఖాళీలు ఉన్నాయి. గంభీరావుపేటమండల కేంద్రంలో 4, సముద్రాలింగాపూర్ 1, కురుదులింగంపల్లి 1,పొన్నాల పల్లె 1,సముద్రా లింగాపూర్ తండ 1 ఖాళీగా ఉన్నాయి.




**- లింగన్నపేట సెక్టార్ పరిధిలో..**

లింగన్నపేట సెక్టార్ పరిధిలో 6 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మల్లారెడ్డిపేట 1, కొత్తపల్లి 3, కోళ్ల మద్ది 1,నర్మాల మానేరు క్యాంపు 1,.ఆయాల ఖాళీలా గ్రామాలు మల్లారెడ్డిపేట 2, లింగన్నపేట3, కొత్తపల్లి 1,కోళ్ల మద్ది 1, ముచ్చర్ల 1,ఖాళీగా ఉన్నాయి.

**- ఇంచార్జిలకు అదనపు భారం**

టీచర్ పోస్టు ఖాళీగా ఉన్న కేంద్రాల నిర్వహణ బాధ్యత పక్కనే ఉన్న కేంద్రాల టీచర్లకు అప్పగించడంతో అదనపు భారం మోయాల్సి వస్తోంది. దీనికి తోడు ప్రభుత్వం ఇటీవల వివిధ యాప్‌ల ద్వారా ఫొటో క్యాప్చర్ విధానం తీసుకురావడంతో కొత్త సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ఖాళీగా ఉన్నచోట ఇన్చార్జి టీచర్లను నియమించడంతో పిల్లలు విద్యాపరంగా నష్టపోతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరోవైపు నిరుద్యోగ మహిళలు అంగన్వాడి ఖాళీల భర్తీ నోటిఫికేషన్ కోసం నిరీక్షిస్తున్నారు.

**- ద్రుష్టి సారించని ప్రభుత్వం.**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన ఖాళీగా ఉన్న పోస్ట్ లను భర్తీ చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం వెంటనే ఖాళీలను భర్తీచేసి అంగన్ వాడిలపై దృష్టి సారిస్తే మేలు.

**- ఖాళీల వివరాలు ఉన్నతాధికారులకు అందజేశాం..**

అంగన్ వాడిలలో ఖాళీగా ఉన్న వివరాలు ఉన్నతాధికారులకు నివేదికను అందజేశాం. టీచర్ ఖాళీగా ఉన్న కేంద్రాలకు ఇన్చార్జీలను నియమించాం. చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందజేస్తున్నాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలను నిర్వహిస్తున్నాం. అంగన్వాడి కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.

**- రేణుక,ఐసిడిఎస్ , సూపర్వైజర్,గంభీరావుపే ట, - వనిత, ఐసీడిఎస్, సూపర్వైజర్, లింగన్నపేట**

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం - 1300 మంది పోలీసులతో భద్రత

## - సున్నిత, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై స్పెషల్ ఫోకస్. - సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ

## - స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడంచెల భద్రత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**






కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు జిల్లాలోని హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లో జరగనున్న ఎన్నికల నిర్వహణకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం మొత్తం 1300 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 900 మంది సిబ్బంది ప్రత్యేకంగా విధులు నిర్వర్తిస్తారన్నారు.?కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 109 పోలింగ్ లోకేషన్లలో 28 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని వాటిలో సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. అంతేకాకుండా 66 వార్డులను 33 రూట్లుగా విభజించి, ప్రతి రూట్‌కు ఒక ఎస్సై, ప్రతి రెండు రూట్లకు ఒక ఇన్స్పెక్టర్ (క్లస్టర్ ఇన్చార్జ్) పర్యవేక్షిస్తారు. ప్రతీ నాలుగు క్లస్టర్లకు ఒక ఏసీపీ స్థాయి అధికారిని నియమించమన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ స్థాయి అధికారులతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను రంగంలోకి దించామన్నారు.ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 10వ తేదీ ఉదయం 6 గంటల నుండి 12వ తేదీ ఉదయం 6 గంటల వరకు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 163 (పాత సెక్షన్ 144) అమలులో ఉంటుంది. ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం నిషేధమని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. జిల్లాలోని 625 పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత్తతోపాటు, సున్నితమైన (ావఅంఱఅజవ) కేంద్రాలను గుర్తించి, అక్కడ సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర నిఘా ఉంచాం.?పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎవరినీ అనుమతించబోము.ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే 189 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేయగా, 49 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేయించినట్లు సీపీ తెలిపారు. ఇప్పటివరకు ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి 13 కేసులు నమోదయ్యాయి. నగదు, మద్యం పంపిణీని అరికట్టేందుకు 23 ప్రత్యేక బృందాలు నిరంతరం పెట్రోలింగ్ తోపాటు వాహన తనిఖీలు చేస్తున్నాయన్నారు. 11వ తేదీన పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను ఎస్సారార్ (ూ==) కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తాము. 13వ తేదీ కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అక్కడ మూడంచెల భద్రత (ఇష్ట్రతీవవ-అవతీ ావఎబతీఱఎ) ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ఉల్లంఘనలు లేదా అవాంఛనీయ సంఘటనలపై ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్లు 87126 70744, 87126 70745 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సీపీ కోరారు.ఓటర్లు ఎవరికీ భయపడకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

## - 60 పోలింగ్ కేంద్రాలు... 700 మంది సిబ్బంది

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ మున్సిపాలిటీ రెండో విడత సాధారణ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా పట్టణంలోని వివిధ ప్రాంతంలో 60 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, సిబ్బంది పోలీసులను కేటాయించారు. మొత్తం 60 పోలింగ్ కేంద్రాల్లో 700 మంది సిబ్బందిని కేటాయించి వారిని పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో తరలించారు. వారితో పాటు పోలీసు వాహనాలు సైతం వెళ్ళాయి. మొత్తం 30 వార్డుల్లో 143 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ లో మొత్తం ఓటర్ల సంఖ్య 29531, నేటి వరకు పోస్టల్ బ్యాలెట్లు 340 మంది ఉపయోగించుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీస్ సిబ్బందిని అడిషనల్ డిసిపి వెంకట రమణ పర్యవేక్షించారు. హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి డివిజన్ లోని సిఐలు, ఎస్ఐ లతో టీములుగా ఏర్పాటు చేసి 60 పోలింగ్ కేంద్రాల్లో వారిని బందోబస్తుకు నియమించారు. హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి పోలింగ్ సిబ్బంది పోలింగ్ మెటీరియల్ తీసుకొని పోలింగ్ కేంద్రాలకు బుధవారం సాయంత్రం వెళ్లారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అంతరాయం అవంతరాలు ఏర్పడ్డ పరిశీలించడానికి, పరిష్కరించడానికి ప్రత్యేక అధికారులను నియమించారు.

# అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



జిల్లాలోని 108 అత్యవసర అంబులెన్స్ బేసిక్ లైఫ్ సపోర్ట్ నుంచి పలు పరికరాలతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ గా తీర్చిదిద్దగా.. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆ వాహనంలోని ట్రాన్స్పోర్ట్ వెంటిలేటర్ విత్ డీఫిబ్రిలేటర్, మానిటర్ తదితర అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాల పనితీరును ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అత్యవసర సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి తొందరగా చేరుకోని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేర్చాలని సిబ్బంది కి తెలియజేశారు. అనంతరం వాహనంలోని రికార్డులను పరిశీలించి ఇబ్బంది యెక్క పనితీరును ప్రశంసించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నయీమ్ జహ, 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్, సిబ్బంది పెద్ది శ్రీనివాస్, వడ్నాల అనిల్ కుమార్, పోచంపల్లి పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి హుండి ఆదాయం లెక్కింపు

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. మొత్తము ఆదాయము రు.14,43,226 మిశ్రమ బంగారం 17 గ్రాములు , మిశ్రమ వెండి 01 కిలో 400 గ్రాములు , విదేశి నోట్స్ 12 ఆదాయం సమకూరింది.



కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , దేవాదాయశాఖ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాజమౌళి , దేవస్థానం రెనవేషన్ కమిటి చైర్మన్ సి హెచ్ శ్రీనివాస్ , కమిటి సభ్యులు వై రమేష్ , సిహెచ్ సత్యనారాయణ , గుమ్మడి రమేష్ , బీర్పూర్ గ్రామపంచాయతీ సభ్యులు కే మల్లేశం , భీర్పూర్ సర్పంచ్ హరీష్ , ఉప సర్పంచ్ జితేందర్ , కేడీసీసీ మాజి జిల్లా మెంబర్ ముప్పాల రాంఛంధర్ రావు, మసర్తి రమేష్ , బీర్పూర్ మాజీ సర్పంచ్ శిల్ప రమేష్ , భీరుపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అశోక్ , శేఖర్ , భీరుపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం అర్చకులు వొద్దిపర్తి పెద్ద సంతోష్ కుమార్ , చిన్న సంతోష్ కుమార్, తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ సభ్యులు, తుంగూర్ బీరుపూర్ సేవా గ్రూప్ సభ్యులు, దేవస్థానం సిబ్బంది భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గెలిచేదెవరు... ఓడేదెవరు...?

## - రామగుండం నగరంలో అంతుచిక్కని ఓటరు నాడి - కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ మధ్యనే ప్రధాన పోటీ

## - కాంగ్రెస్‌కు రెబల్స్‌తో గండం - గెలుపు ధీమాలో ఎవరికి వారు... - నేడే పోలింగ్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. గెలిచేదెవరు... ఓడేదెవరు అన్నది పక్కనపెడితే, ఈ ఎన్నికల్లో గెలవాల్సింది నగర అభివృద్ధే అన్న భావన ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పౌర సమాజం పిలుపునిస్తోంది. ఇదిలా ఉండగా రామగుండం లో ఏ ఎన్నిక జరిగిన.. ఇక్కడి ఓటరు తీర్పు రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపుతుంది. అందుకే ప్రధాన పార్టీల హై కమాండ్ రామగుండం పైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తుంటాయి. ఈ నేపథ్యంలో రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు ఏ విధంగా ఉంటాయో అనే ఆసక్తి, ఉత్కంఠ నెలకొంది. ప్రధాన పార్టీల మధ్య ప్రచార ఘట్టం పోటాపోటీగా ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. రామగుండంలో 60 డివిజన్లలో 315 మంది అభ్యర్థులు నువ్వా.. నేనా... అన్నట్టుగా ప్రచారం సాగించారు. పెద్దపల్లి జిల్లాలో ఏకైక కార్పొరేషన్ గా ఉన్న రామగుండంలో గెలిచేదెవరు.. ఓడేదెవరు అన్నదే ఇప్పటికీ అంతుచిక్కడం లేదు. జిల్లా రాష్ట్ర రాజకీయాలకు రామగుండం కేంద్ర బిందువుగా చెప్పుకుంటారు. అందుకే రామగుండం మేయర్ పీఠంను కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలు అత్యంత సవాలుగా తీసుకుంటున్నాయి. బీఆర్ఎస్ నుంచి 56 మంది, బీజేపీ నుంచి 56 మంది, కాంగ్రెస్ నుంచి 60 మంది, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు నుంచి నుంచి 35 మంది, స్వతంత్రులు 73 మంది, జనసేన 11, సీపీఐ నుంచి 4, సీపీఎం నుంచి ఒకరు, బీఎస్పీ నుంచి 12 మంది, ఇతర రిజిస్టర్ కలిగిన పార్టీల నుంచి ఏడుగురు మొత్తంగా 315 మంది పోటీ చేస్తున్నారు. దాదాపు అన్ని డివిజన్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థుల బల బలాలకు నేడు అగ్ని పరీక్ష జరగబోతుంది. దీంతో ఆయా పార్టీల అభ్యర్థుల్లో ఎడతెగని ఉత్కంఠ మొదలైంది. ప్రచారం ముగిసినప్పటి నుంచి అభ్యర్థులు తమ సర్వశక్తులు ఒడ్డుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. మద్యం, మాంసం, నగదు తదితర తాయిలాలతో ఓటర్లను మచ్చిక చేసుకునే ప్రయత్నంలో మునిగిపోయారు. ప్రధాన జాతీయ పార్టీలు ఎన్నికల నిధులను సైతం అభ్యర్థులకు పంచినట్లు ప్రచారంలో ఉంది. కొన్ని చోట్ల అభ్యర్థులు పార్టీ ఇచ్చే ఫండ్ మీద ఆధారపడుకండా ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో వడ్డీకి అప్పులు తెచ్చి, ఇంట్లో ఉన్న బంగారం తాకట్టుపెట్టి మరీ ఓటర్లకు పంచుతున్నారు. అయినప్పటికీ ఏ ఒక్కరిలో గెలుస్తామన్న ధీమా కనిపించడం లేదు. ఓటర్లు సైతం ఈసారి తెలివిగా ఇంటికి వచ్చిన ప్రతి అభ్యర్థికి మాట ఇవ్వడం, పోటీలలో కొత్తవారే ఎక్కువగా ఉండటంతో గెలుపు ఓటమల్లో స్పష్టత రావడం లేదు. ఇదిలా ఉంటే తొలుత 1వ డివిజన్ లో బీఆర్ఎస్, బిజేపీ అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లేశ్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అలాగే 5వ డివిజన్ లో 10 మంది అభ్యర్థులు పోటీ లో ఉండగా పెద్ద మొత్తంలో ఇక్కడ ఓట్లు చీలిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. 7వ డివిజన్ లో వేగోలపు రమాదేవి-గంగ శీను బయటపడే అవకాశాలు ఉండగా మిగతా అభ్యర్థుల సైతం గట్టి పోటీ ఇస్తున్నారు. ఇక 9వ డివిజన్ విషయానికి వస్తే ఏడుగురు పోటీలో ఉండగా బిజెపి, బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య పోటీ ఉండగా డబ్బు ప్రవాహం అధికంగా ఉండడంతో ఎవరు గెలుస్తారో అనే ఉత్కంఠ ఇక్కడ ఉంది. 10వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి అడ్డాల గట్టయ్య కాంగ్రెస్, బిజెపిలకు గట్టి పోటీ ఇవ్వనున్నారు. 11వ డివిజన్ లో బిజెపి, కాంగ్రెస్ మధ్య పోటీ ఉండగా, 12వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి బొడ్డు రవీందర్, 13వ డివిజన్ లో కటుకు స్వాతి, చుక్కల లావణ్య ఇద్దరు మాత్రమే బరిలో ఉండగా తీవ్ర పోటీ నెలకొంది.




15వ డివిజన్ లో కేవలం కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీలో ఉండగా వీరిలో ఓటర్లు ఎవరికి మెజార్టీ కట్టబెడుతారో ఆసక్తి నెలకొంది. 16, 17వ డివిజన్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉండగా, 18,19 డివిజన్లలో హస్తం హవా కొనసాగుతున్నట్లు సమాచారం. 20వ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి తాళ్ల చిన్నరాజయ్య అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తున్నారు.21, 22 వ డివిజన్ లో అధిక సంఖ్యలో అభ్యర్థులు బరిలో ఉండగా ఇక్కడ ఓట్లు పెద్ద మొత్తంలో చీలిపోయే పరిస్థితి ఉంది. 23 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి సునీతకు స్వతంత్ర అభ్యర్థి మోహన్ గౌడ్ గట్టి పోటీ ఇస్తుండగా బిజెపి అభ్యర్థి సోమరపు లావణ్య సైతం గెలుపు కోసం కృషి చేస్తున్నారు. 24వ డివిజన్ లో స్వతంత్ర అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ రెబల్ కొలిపాక సుజాత కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఓటర్లు అయ్యో పాపం మోసం చేశారంటూ బహిరంగంగా చర్చించుకోవడం కనిపిస్తుంది. 25, 26 డివిజన్ లలో అభ్యర్థుల గెలుపు ఓటములపై స్పష్టత రావడం లేదు. 28 వ డివిజన్ లో సింహం గుర్తుపై పోటీ చేస్తున్న బద్రి రాజన్న కాంగ్రెస్, బిఆర్ఎస్ కు గట్టి పోటీ ఇస్తుండడంతో ఇక్కడ గెలుపు ఎవరు అనేది స్పష్టత లేదు. 35వ డివిజన్ లో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ కనిపిస్తోంది. 37వ డివిజన్ లో 11 మంది బరిలో ఉండగా ఓటరు నాడి అంతుచిక్కడం లేదు. 40వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఆడెపు తార కు బీఆర్ఎస్ అభ్యర్థి కజంపురం జయప్రద గట్టి పోటీ ఇస్తున్నారు. 41వ డివిజన్ లో మాజీ మేయర్ అనిల్ కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి నీరటి శ్రీనివాస్, సిపిఐ అభ్యర్థి సూర్య మధ్య పోటీ ఉంది. 42వ డివిజన్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నువ్వా..నేనా... అన్నట్టు పోటీ ఉంది. 43వ డివిజన్ లో బీఆర్ఎస్ నుంచి సింగరేణి మాజీ జీఎం కలువల నారాయణ పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ అభ్యర్థి సైతం పోటీ ఇస్తుండగా, సింహం గుర్తుపై పోటీ చేస్తున్న సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ గట్టి పోటీ ఇస్తున్నారు. 45వ డివిజన్లో కేవలం ముగ్గురే పోటీ చేస్తుండగా, 46వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిగా భావిస్తున్న మహంకాళి స్వామి పోటీ చేస్తుండగా, ఆయనకు సరి సమానమైన పోటీ దారులు ఎవరూ లేరనే చెప్పుకోవచ్చు. 47వ డివిజన్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యగట్టి పోటీ ఉండగా, 48వ డివిజన్ లో 13 మంది పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ అభ్యర్థి నిర్మల దేవి బయటపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. 51 డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహాలక్ష్మి-తిరుపతి, బీఆర్ఎస్, బిజెపి మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. వ్యాపారవర్గాలు ఎవరికి మద్దతు ఇస్తే వారు ఇక్కడ గెలిచే అవకాశాలు ఉన్నాయి. 52వ డివిజన్ లో బీజేపీ అభ్యర్థి రాజేష్ కుమార్ శర్మ, సింహం గుర్తుపై పోటీ చేస్తున్న నాగరాజు మధ్య పోటీ ఉంది. 54వ డివిజన్ లో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య గట్టి పోటీ ఉండగా, 55వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి బొంతల సుకన్యకు, బీఆర్ఎస్ అభ్యర్థి కర్క పద్మజ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. 57వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఎల్లయ్య కు బీఆర్ఎస్ అభ్యర్థి చంద్రమౌళి, ఇండిపెండెంట్ అభ్యర్థి గుండు రాజు గట్టి పోటీ ఇస్తున్నారు. 58, 59 డివిజన్ లలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గట్టి పోటీ ఎదుర్కొంటుండగా, 60 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వప్న ను గెలిపించుకునేందుకు ఆర్యవైశ్య సంఘం తో పాటు వ్యాపార సంఘాలు ఒక్క తాటిపైకి వచ్చి ఆమె గెలుపు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం రాత్రి దాటితే మారే అవకాశం లేకపోలేదు.

# బ్యాంకుల్లో కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

## -ఆర్థిక అక్షరాస్యత ఐశ్వర్యాలకు రాచబాట... -వినియోగదారులకు యూనియన్ బ్యాంకు అవగాహన...

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి వినియోగదారుడు కేవైసీ(నో యువర్ కస్టమర్) తప్పనిసరిగా చేయించుకోవాలని రామగిరి ఎంపిడివో బద్రి శైలజ రాణి, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కొత్తర మురళి అన్నారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్-2026 పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి-09 నుండి 13వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం,వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్) ఆధ్వర్యంలో ప్రతి వినియోగదారునికి బ్యాంకు ఖాతా తెరవడానికి, నిర్వహించడానికి ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నారు.బ్యాంకు ఖాతా తెరవడానికి ఒక 'గుర్తింపు ప్రమాణపత్రం', ఇంకా 'చిరునామా ప్రమాణపత్రం తో పాటు ఇటీవల ఫోటోగ్రఫీ ఒకటి చాలు అని,మీ ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, వోటర్స్ ఐడెంటిటీ కార్డ్, పాస్పోర్ట్ లేదా




ఎన్ఆర్ఈజీఎస్ కార్డు- గుర్తింపు ఇంకా చిరునామా ప్రమాణపత్రం, రెండిటికీ పనికొస్తుందని, ప్యాన్ కార్డ్ గుర్తింపు ప్రమాణపత్రం గా మాత్రమే పనికొస్తుందని, మీ ప్రస్తుత చిరునామా మీ బ్యాంక్ ఇవ్వబడిన అడ్రస్ ప్రూఫ్ ప్రకారంగా లేకపోతే, మీ కొత్త చిరునామా తెలియజేసేందుకు ఒక మామూలు స్పష్టీకరణ పత్రం, గుర్తింపు మరియు చిరునామా ప్రమాణపత్రాల లేకపోయినా కూడా మీ ఇటీవల ఫోటోగ్రఫీ ఇంకా సంతకంతో మీరు ఒక సేవింగ్స్ బ్యాంక్ 'లఘు ఖాతా' తెరవొచ్చని, రూ. 50,000 వరకు అకౌంట్ బ్యాలెన్స్, నెలకు రూ.10,000/- వరకు విత్ డ్రాల్స్, ఇంకా ఆర్థిక సంవత్సరానికి మొత్తంగా రూ.1 లక్ష వరకు క్రెడిట్స్ సదుపాయం చక్కగా పొందవచ్చని,మీ రిస్క్ ప్రొఫైల్ ని బట్టి బ్యాంక్ లకు 2, 8 లేదా 10 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే కేవైసీ వివరాలను తిరిగి ఖాయపరచవలసి ఉంటుందని, కేవైసీ ప్రక్రియ వల్ల ఏదైనా కష్టం అనిపిస్తే, దయచేసి మీ బ్యాంక్ ఫిర్యాదు చేయాలని, మీ బ్యాంక్ ప్రతి చర్య మీకు సంతృప్తికరంగా లేకపోతే, మీరు ఆర్ బిఐ వారి బ్యాంకింగ్ https://bankingombudsman.rbi.org.in చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ చైతన్య, క్యాషియర్ శ్రీధర్, ప్రతిభ, దర్శుల తిరుపతి, విడ్స్ సంస్థ నుండి అశోక్, రవి, సుధాకర్, సందవేన కుమార్, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, సిఏ కలికోట సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కలవచర్ల గ్రామంలో ఎంపిడిఓ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ స్పెషల్ డ్రైవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ఎంపిడిఓ బద్రి శైలజ రాణి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ శృతి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు త్రాగునీరు అందించడం కోసం నిలిచిపోయిన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు,పారిశుద్ధ్య , డ్రైనేజ్ పలు సమస్యల పైన సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మిషన్ భగీరథ పనులు తొందరగా పూర్తి చేస్తామని ఏఈ శృతి హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం అతి తక్కువ సమయంలో అహర్నిశలు కష్టపడుతున్న సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి కి ఎంపిడిఓ బద్రి శైలజ రాణి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మరింత ఉత్సాహంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది,పాలకవర్గం, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులపై మంత్రి అడ్లూరికి అవగాహన ఉందా

**- ప్రభుత్వం ఏర్పడిన 26 నెలల్లో మంత్రి చేసిన అభివృద్ధి ఏమిటి - వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలి**

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నీళ్ళపై ప్రాజెక్టులపై మంత్రి అడ్లూరికి అవగాహన ఉందా ఒక ప్రాంతంలో ప్రాజెక్టు కడితే ఆ ఒక్క ప్రాంతానికి నీళ్ళ కోసం కాదు రాష్ట్రంలోని జిల్లాలకు నీళ్ళు అందించేందుకు నిర్మించడం జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి ఏం అభివృద్ధి చేసావు అని ప్రశ్నిస్తున్నాడని చేసిన అభివృద్ధి కళ్ళకు కనిపించకపోతే ఏం చేయలే మని ఆయన అన్నారు.రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి చెందిన నియోజక వర్గాల్లో ఒకటని, ఇక్కడి ప్రజలందరికీ తెలుసని చెప్పారు. ముఖ్యంగా ధర్మపురి టెంపుల్ సిటి చాలా గొప్పగా అభివృద్ధి చేయడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 150 కోట్ల నిధులు వాపస్ పోయాయని, ఇవ్వన్నీ తెలుసుకోకుండా, లక్ష్మణ్ కుమార్ అభివృద్ధి



సవాల్ చేస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 26 నెలలు కావస్తున్నది, ఈ 26 నెలల్లో ధర్మపురి పట్టణంలో కావచ్చు, ధర్మపురి నియోజకవర్గంలో 7 మండలాల్లో కావచ్చు ఏం అభివృద్ధి చేసిండో లక్ష్మణ్ కుమార్ చెప్పాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలను అభివృద్ధి చేసామని, ఇలాంటి అభివృద్ధి చాలా చేసామని, అందులో మాత శిశు ఆసుపత్రి, 30 పడకలను 50 పడకలు చేసినం, డయాలసిస్ సెంటర్, రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ పనులు పూర్తి చేసామని, మురుగు నీరు గోదావరి లో కలుగకుండా చేయడం జరిగిందని గుర్తు చేశారు. లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలో తట్టెడు పట్టి పోయలేదని, నువ్వు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు నువ్వు ప్రత్యేకంగా ఇచ్చిన హామీలు రెవెన్యూ డివిజన్, బస్ డిపో, ఐటిఐ కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్ ఇందులో ఒక్కటి కూడా పనులు ప్రారంభం కాలేదు, నీకు రెండు సంవత్సరాల కాలం ఉందని, ఇంకా చేస్తా చూస్తా అని నీ ధోరణి నడుస్తుంది కానీ నువ్వు చేసింది మాత్రం శూన్యం . సోషల్ వెల్ఫేర్ సిస్టమ్ లో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో విద్యార్థులకు ప్రభుత్వం ఫీజులు చెల్లించలేక పోవడం తో పిల్లలను బయటికి పంపిస్తున్నారు ఇవి కూడా లక్ష్మణ్ కుమార్ శాఖ కిందికి వస్తుంది అన్నారు. 25 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నానని, ప్రజలకు పారదర్శకంగా ఉంటున్నానని, బాధ్యతగా పని చేశానని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్, మాజీ మంత్రి రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతతోనే సురక్షిత భవిష్యత్

**- ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో యూనియన్ బ్యాంక్ రీజనల్ ఏజీఎం శ్రీలత - సైబర్ మోసాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన**

**- ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్‌లను ఎవరికీ ఇవ్వొద్దు - మహిళలు, రైతులు పొదుపు అలవాటు పెంచుకోవాలి**

**- ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో యూనియన్ బ్యాంక్ రీజనల్ ఏజీఎం శ్రీలత**

**సూర్య కొడిమ్యాల**

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మండలంలోని గంగారాం తండా గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ భద్రత, డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు, సైబర్ మోసాల నివారణపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజనల్ ఏజీఎం శ్రీలత మాట్లాడుతూ, ఈ ఏడాది ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల ప్రధాన అంశం "కేవైసీ నవీకరణ -- సురక్షిత బ్యాంకింగ్‌కు తొలి అడుగు" అని తెలిపారు. కేవైసీ నవీకరణ చేయించుకోకపోతే భవిష్యత్తులో ఖాతాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రతి ఖాతాదారుడు తమ ఆధార్, చిరునామా, మొబైల్ నంబర్ వంటి వివరాలను తప్పనిసరిగా అప్డేట్ చేయాలని సూచించారు. బ్యాంకింగ్ లావాదేవీల్లో పెరుగుతున్న సైబర్ నేరాలపై ఆమె ప్రత్యేకంగా హెచ్చరించారు. ఫోన్



కాల్స్, మెసేజ్‌లు, లింకుల ద్వారా వచ్చే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, పిన్ నంబర్లు, ఏటీఎం కార్డు వివరాలు, నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డులు వంటి గోప్య సమాచారాన్ని బ్యాంకు అధికారులు అని చెప్పేవారికైనా వెల్లడించరాదని స్పష్టం చేశారు. డిజిటల్ లావాదేవీల సమయంలో అధికారిక యాప్‌లు, విశ్వసనీయ మార్గాలనే వినియోగించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలు, డీబీటీ లబ్ధులు సక్రమంగా ఖాతాల్లో జమ కావాలంటే కేవైసీ పూర్తి కావడం అత్యంత అవసరమని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు, రైతులు, కార్మికులు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పొదుపు అలవాటును పెంపొందించుకోవడం ద్వారా ఆర్థిక భద్రత సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అవగాహన శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని తెలిపారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, కొడిమ్యాల శాఖ మేనేజర్ సంజీవ్ కుమార్, జిల్లా ఎఫ్ఎల్‌సీ కోట మధుసూదన్‌లు కూడా మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతను వివరించారు. ఈ అవగాహన శిబిరంలో ఫీల్డ్ ఆఫీసర్ గజానన్, ఏపీఎం మల్లేశం, మహిళా సంఘాల అధ్యక్షురాలు పద్మ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సురేష్, సీసీలు మరియు, కమల, కార్యదర్శి రమేష్, సీఏఎఫ్ఎల్ కౌన్సిలర్లు శంకర్, కృష్ణవేణి, నరేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరపత్రం ఆవిష్కరించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి

**- ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి. -తెలంగాణ కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం అనే కర పత్రికను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి మంగళవారం గొల్లపల్లి వద్ద కార్మికులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,విద్యుత్ సవరణ చట్టం 2025,విబి జీ- రాం జీ చట్టం, విత్తన సవరణ బిల్లు,ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా



రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీలు సంయుక్తంగా నిర్ణయించినందున కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఫెడరేషన్లు అసోసియేషన్ల ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ కార్యక్రమ కరపత్రాన్ని ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో స్థానిక కార్మికులతో కలిసి ఆవిష్కరించుకోవడం జరిగిందని. ఈ సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని,సమ్మెకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొర్రె మల్లేశం, ఉపాధ్యక్షులు పిట్ల ఎల్లయ్య, పార్టీ సాగర్, నారాయణపురం నర్సయ్య, బండి రాజన్,పిట్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించుకోవాలి

**- డైరెక్టర్(ఈఅండ్ఏం) ఏం.తిరుమలరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించు కోవాలని డైరెక్టర్ (ఇఅండ్ఎం) మోకాళ్ళ తిరుమల రావు సూచించారు. మంగళవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని డైరెక్టర్



(ఇఅండ్ఎం) మోకాళ్ళ తిరుమలరావు సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పుష్ప గుచ్చన్ని అందజేసి స్వాగతం పలికారు.అనంతరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించ డానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.తదుపరి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనులపై చర్చించారు. వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వెజింగ్ పనులు త్వరగా పూర్తి చేసి, లాంగ్ వాల్ నుండి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం జూ2, చీ2 ఫ్లషింగ్ ప్లాంట్స్ లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, మేనేజర్ పెంచలయ్య, సర్వే అధికారి హన్మండ్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో శతచండీ పురశ్చరణ అతిరుద్ర మహాయాగం..

**- యాగంలో పాల్గొన్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ హరిహర దేవాలయంలో శత చండి పురచ్చరణ పూర్వక అతిరుద్ర మహాయాగంలో భాగంగా కాశీ విశ్వనాథ మందిర్ ప్రధాన



అర్చకులు శ్రీకాంత్ జోషి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో లోకకల్యాణం జరగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి ఆటంకాలు లేకుండా వేములవాడ రాజన్న ఆలయ విస్తీర్ణ, అభివృద్ధి పనులు జరగాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ మాజి జడ్పీటీసీ నర్సయ్య గౌడ్ లు పాల్గొని మొక్కులు చెల్లించుకోగా,వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాసో ఋల రాధాకృష్ణ శర్మ,రామశర్మ, సుదర్శన శర్మ ఆలయ కమిటీ చైర్మన్ పాపారావు వైస్ చైర్మన్ జోగు సురేష్ ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులు నాయకులు దయాకర్ రావు కృష్ణమూర్తి గౌడ్ దుబాసిరాజు రమేష్ మాజీ ఎంపీటీసీ అంజయ్య చింతల కృష్ణయ్య వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లన్న గుడికి విరాళాలు ఇచ్చిన ఎన్నారై బ్రదర్స్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి దేవాలయానికి మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ బ్రదర్స్ మర్రి శ్రీనివాస్, మర్రి సాయి ఇద్దరు అన్నదమ్ములు కలిసి దుబాయ్ నుండి 50,116/- వారి తండ్రి మర్రి లింగారెడ్డికి పంపగా లింగారెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం రోజున పట్టి డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కత్తి తిరుపతి మాట్లాడుతూ మల్లన్న స్వామి గుడి నిర్మాణంలో మర్రి లింగారెడ్డి కుటుంబ సభ్యులు భాగస్వామ్యం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ స్వామి వారి కృపాకటాక్షములు వారిపై ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో గుగ్గిల గంగాధర్ పులి నారాయణ గౌడ కులస్తులు కమిటీ సభ్యులు ఉన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు భద్రతా ఏర్పాట్లు పూర్తి

**-900 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు, 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా , నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా కేంద్రం లో గల బి ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్లో బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల విధులకు సంబందించి పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎన్నికల విధులు ఏవిధంగా పకడ్బందీగా నిర్వహించాలి అని, సిబ్బంది చేయవలసిన,





చేయకూడని విధుల గురించి జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భం గా ఎస్పి మాట్లాడుతూ జగిత్యాల, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీల పరిధిలోని మొత్తం 136 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు, ఇందుకోసం 379 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధుల కోసం 900 మంది పోలీస్ సిబ్బంది నియమించబడినట్లు పేర్కొన్నారు.పోలింగ్ సామగ్రిని పటిష్ట ఎస్కార్ట్‌తో పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు 45 రూట్లలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా నలుగురు డీఎస్పీలతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 11 మంది సీఐలతో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, అలాగే ఎస్ఐల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఎన్నికల సందర్భంగా పోలీసుల విధి విధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా, ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘు చందర్, సి.ఐ లు కరుణాకర్,సుధాకర్, రవి, రామ్ నరసింహారెడ్డి,ఆర్.ఐ లు వేణు, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రతి ఖాతాదారునికి బ్యాంకు కెవైసి తప్పనిసరి

**-యూనియన్ బ్యాంక్ రీజనల్ డిజిఎం అపర్ణ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



బ్యాంకు ప్రతి ఖాతాదారునికి కెవైసి తప్పనిసరి అని ఉన్న వారు అప్ గ్రేడ్ చేయించుకోవాలని యూనియన్ బ్యాంక్ రీజనల్ డిజిఎం అపర్ణ రెడ్డి కోరారు. రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు దేశంలోని బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా మంథని యూనియన్ బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో కెవైసి స్కీం మీద అవగాహన కల్పించేందుకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని అపర్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు కెవైసి కలిగి ఉండాలని, లేని వారు చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు పొదుపు చేసుకోవాలన్నారు. మోసగాళ్ల బారిన పడవద్దని హితువు పలికారు. విద్యార్థి దశ నుంచే పొదుపు, డిపాజిట్లు, ఆర్ డి లపై అవగాహన ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్ డిఎం సిహెచ్.వెంకటేష్, బ్యాంకుల మేనేజర్లు మురళీ (రత్నాపూర్), గోపికృష్ణ (బేగంపేట), సెంటినరీ కాలనీ స్టేట్ బ్యాంక్ మేనేజర్ రాజారాం, సిఎఫ్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ లింక్, కాల్స్ పట్ల బ్యాంక్ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి

**- ఖాతాదారులకు కేవైసీ తప్పకుండా చేసుకోవాలి**

**- ముస్తాబాద్ పట్టణంలో ఫైనాన్షియల్ లీటరసి వీక్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం**

**- ఎస్బిఐ బ్యాంక్ పోతగల్ శాఖ, పట్టణ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ**

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలంలోని శివకేశవ ఆలయాల ఆవరణలో ఎస్బిఐ బ్యాంక్ పోతుగల్ శాఖ, ముస్తాబాద్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లీటరసి వీక్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు బ్యాంకు స్కీమ్స్ పై కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన 436,ప్రధానమంత్రి సురక్ష యోజన 20 రూపాయలు,అటల్ పెన్షన్ యోజన పథకం,సమృద్ధి యోజన పథకం,ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్,సైబర్ మోసాల నుండి జాగ్రత్తలు వహించి ఓటిపి ఎవరికి తెలియపరచవద్దు



అని,డిజిటల్ అరెస్టులు నమ్మవద్దు అని,ఏపీకే ఫైల్స్ బ్లూరంగులో ఉండే యాప్ ను ప్రెస్ చేయవద్దని,ఆన్లైన్ యాప్ లను డౌన్లోడ్ చేయవద్దని,బ్యాంక్ ఖాతాదారుల గుర్తింపు మరియు చిరునామాను ధ్రువీకరించడానికి కేవైసీ తప్పనిసరి అని,ఒక్కసారి కేవైసీ పూర్తి చేస్తే ఇతర ఆర్థిక సంస్థల్లో పదేపదే చేయవలసిన అవసరం ఉండదని, కేవైసీ అప్డేట్ పేరుతో వచ్చే నకిలీ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకులు ఎప్పుడు ఫోన్ ద్వారా ఓటిపి,పాస్వర్డ్ అడగవని,మీ బ్యాంక్ అకౌంట్ ను ఇతరులు వాడుకోవడానికి ఇవ్వకూడదని,మీ అకౌంట్ ద్వారా అక్రమ సొమ్ము బదిలీ జరిగితే చట్టపరంగా మీరే బాధ్యులవుతారని మరియు కఠినమైన శిక్షలు ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి,ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ కుమార్ రెడ్డి, వార్డు మెంబర్లు,పోతుగల్ శాఖ ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్,ఆర్ ఎం వెంకటేష్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# యూసుఫ్ నగర్ లో ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

**-తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ శ్రవణ్ కుమార్**

**సూర్యకోరుట్ల రూరల్**



మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు అయిలాపూర్,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి ఆధ్వర్యంలో ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా బ్యాంకులు అందిస్తున్న సేవల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కే.వై.సి చేసుకోవాలని, సైబర్ నేరాలు జరిగే విధానం ,మనీ మ్యూల్ అంటూ జరిగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పీఎం ఎస్బివై, పిఎంజెజెబివై,ఏపివైలు ప్రతి ఒక్కరు చేసుకోవాలని,బ్యాంకులు అందిస్తున్న సేవల గురించి వివరించారు. బ్యాంకులు అందిస్తున్న సేవలపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లి రాణి,రాజు,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రవణ్ కుమార్ ,బ్యాంకు సిబ్బంది మహేష్, సీఎస్పి వేణుగోపాల్,,సీఎఫ్ఎల్ కౌన్సిలర్ నవీన్,పంచాయతీ కార్యదర్శి పృథ్వీధర్, సీఎ లు సమీనా, మాధురి, కారోబార్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

# కేవైసీ లపై ప్రత్యేక అవగాహన

**-సైబర్ మోసాలపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి**

**-తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అరుణ్**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం ముదిమాణిక్యంలో కేవైసీ పట్ల ప్రత్యేక అవగాహన సదస్సు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారము ఫిబ్రవరి 9 నుండి 13 ఫిబ్రవరి 2026 వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్ లో భాగంగా ముదిమాణిక్యం గ్రామంలో కేవైసీ పట్ల ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముల్కనూర్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్ మాట్లాడుతూ కేవైసీని అప్డేట్ చేయడం,సికేవైసీ,మనీ మ్యూల్ గురించి అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా తెలియని లింకులతో కేవైసీ చేయవద్దని,సులభంగా వచ్చే డబ్బు కోసం తీసుకునే రిస్క్ ఎప్పుడూ లాభదాయకం కాదు అని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.వీడ్స్ సీఫల నితిన్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ లు సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తగా వినియోగించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ బోయిని రమేష్,ఉపసర్పంచ్ పర్షరాములు, వార్డు సభ్యులు శ్రీనివాస్, జగన్,వివోఏ సరళ,వసంత,మహిళా మండలి అధ్యక్షులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండండి

**-జిఎంలు సుంకర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో ఈ నెల 12 న కొన్ని కార్మిక సంఘాలు తల పెట్టిన సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వ రరావు లు కోరారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ నెల 12 న సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల అధిపతులతో మంగళవారం జిఎం కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి ఉద్యోగులకు సంబంధించినవి కావని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కావని అన్నారు. దీనిపై సంబంధిత ఉద్యోగులకు అవగాహన కల్పించి సమ్మెకు దూరంగా ఉండాలని తెలియజేయాలన్నారు.




సింగరేణి సంస్థ పరిధిలో సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకొనే అవకాశం ఉన్నందున సమ్మెకు దూరంగా ఉండాలని ఉద్యోగులను కోరారు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని, సమ్మెలో పాల్గొనడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లడమే కాకుండా, ఉద్యోగులు కూడా వేతనాలు కోల్పోయి నష్టపోతారని అన్నారు. కావున ఉద్యోగులు సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వి.వి. సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, మురళీ కృష్ణ, సుదర్శనం, రాజా రెడ్డి, బి.వి.సత్యనారాయణ, రాజేంద్ర కుమార్, ఉదయ్ భాస్కర్, సి.జె.సురేఖ, కళ్యాణ చక్రవర్తి, షబ్బిరుద్దీన్, పాపయ్య, రాజేశ్వరి, వివిధ గనుల అధికారులు, సంక్షేమాధికారులు, పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**

**- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్, అదనపు కలెక్టర్, అబ్జర్వర్**

**సూర్య బోధన్**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రి తో సిబ్బంది తరలింపు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై ఇప్పటికే అన్ని కసరత్తులు పూర్తి చేశామని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 11న జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్. సత్యనారాయణ రెడ్డి వేర్వేరుగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు, బోధన్ మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అయిన విజయ మేరీ హైస్కూల్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్




లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని ఎన్నికల సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఎక్కడ కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా పక్కాగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఓటింగ్ సందర్భంగా గోప్యతను కాపాడేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తున్నందున, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. పోలింగ్ బూత్ లలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రతి పీ.ఎస్ లో ఓటర్లకు సహకరించేలా బీ.ఎల్.ఓలతో కూడిన హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా నిఘా బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తున్నాయని తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. గడువు లోపు పోలింగ్ కేంద్రం లోనికి చేరుకున్న ఓటర్లకు సాయంత్రం 5 గంటలు దాటిన తరువాత కూడా టోకెన్లు జారీ చేసి, ఓటు వేసేందుకు అవకాశం కల్పించామన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని అన్నారు. ఇదిలాఉండగా, అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్. సత్యనారాయణ రెడ్డి భీంగల్, ఆర్మూర్ పట్టణాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి, చెక్ లిస్టు ప్రకారం సామాగ్రి అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. అనంతరం అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకొని ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును నిశిత పర్యవేక్షణ జరిపారు. వీరి వెంట సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, అధికారులు ఉన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం

**- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**



**సూర్య మెట్‌పల్లి**

ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని, చేతులు జోడించి నమస్కరించి ఓటును అభ్యర్థిస్తున్నామని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో పాత్రికేయులకు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపల్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎక్కువ శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేస్తుందని గుర్తు చేశారు. పెన్షన్లలో కూడా ఎక్కువ మొత్తంలో కేంద్రమే వాటా ఇస్తుందన్నారు. అంతే కాకుండా పసుపు బోర్డు ఏర్పాటు, నవోదయ పాఠశాలల మంజూరు, జాతీయ రహదారుల అభివృద్ధి, మున్సిపల్ కు ప్రత్యేక నిధులు... ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా నిధులను సమకూరుస్తుందని తెలిపారు. ఢిల్లీలోనే కాకుండా గల్లీలో కూడా మన కొరకు, అభివృద్ధి కొరకు పనిచేసే వ్యక్తి ఉండాలని పేర్కొన్నారు. కేంద్రంలో పీఎం మోడీ, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ అరవింద్ అన్న సహకారంతో మెట్‌పల్లి, కోరుట్లలోని అన్ని వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

## ఆర్థిక అక్షరాష్యత పై రైతులకు అవగాహన సదస్సు

**సూర్య మల్యాల**



ఆన్లైన్ లావాదేవీలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా కలిగి ఉండాలని ధరూర్ శాఖ కేడీసీసీ బ్యాంకు మేనేజర్ శ్రీ. ఏ పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో గొల్లపల్లె గ్రామంలో మంగళవారం ఆర్థిక అక్షరాష్యత నగదు రహిత లావాదేవీలపై డిపాజిట్ లపై వివిధ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు సైబర్ భద్రత పై ఖాతా దారులు అప్రమతంగా ఉండాలని సూచించారుఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం, ఉప సర్పంచ్ ఎర్రయ్య సంఘ సెక్రటరి కంటం గంగాధర్ గ్రామ రైతులు తదితరులుపాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి విజేతలను అభినందించిన ఎంఈఓ

**సూర్య కాల్వశ్రీరాంపూర్**




విశ్వం ఎడ్యుటెక్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మాథ్స్ పోటీలలో వేదవ్యాస హై స్కూల్ విద్యార్థి పల్కల అశ్వంత్ రెడ్డి తృతీయ బహుమతితో పాటు రైసింగ్ స్టార్ ఇన్ అబాకస్ టైటిల్ సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ చిన్నారికి మెమెంటో, సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. అలాగే బివిస్ చెస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో చల్ల కళ్యాణ్ కుమార్ ద్వితీయ బహుమతి, జనగామ రోహన్ మరియు నిదానపురం అభిరామ్ తృతీయ బహుమతులు సాధించగా, మరికొందరు విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు పొందారు. విజేతలకు ఎంఈఓ ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మ్యాడంపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

**సూర్యమల్యాల**



గర్భకోశ ఉచిత శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మ్యాడంపల్లి సర్పంచ్ గాతం అంజయ్య ఉపసర్పంచ్ కొక్కెర మల్లేష్ యాదవ్ అన్నారు మండలంలోని మ్యాడంపల్లి గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నిర్ధారణ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మూడో సారి ముచ్చటగా చోరీకి గురి అయిన ట్రాన్స్ఫార్మర్

**-ధర్జాగా ట్రాన్స్ఫర్ దొంగలు**



**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలోని స్మశానవాటికలో వరుసగా మూడోసారి చోరీకి గురి అయిన ట్రాన్స్ఫుర్మర్ గాడి తప్పిన నిఘా కెమెరాలు పేట్రేగిపోతున్న దొంగలు విఫలం అయిన పోలీస్ కెమెరాలు వరుస దొంగతనాలతో భయందోళనలో మండల ప్రజలు రైతులు యాసంగి సమయం లో ఇలా ట్రాన్స్ఫార్మర్ లు చోరీకి గురి కావడంతో తమకు చాలా నష్టం జరుగుతుందని సరైన సమయంలో కరెంటు లేకపోతే పంటలు ఎండిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు త్వరగా ట్రాన్స్ఫార్మర్ తెప్పించి ఫిట్ చేయాలని,లో ఇలా ట్రాన్స్ఫార్మర్ లు చోరీకి గురి కావడంతో తమకు చాలా నష్టం జరుగుతుందని సరైన సమయంలో కరెంటు లేకపోతే పంటలు ఎండిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు త్వరగా ట్రాన్స్ఫార్మర్ తెప్పించి ఫిట్ చేయాలని రైతులు కోరుతున్నారు.

## వ్యవసాయానికి సంబంధించి సామాజిక వనరుల

**-తడగొండ గ్రామ మ్యాప్**



**సూర్య బోయినపల్లి**

మండల కేంద్రంలోని తడగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణా త్మక అంశంపై సదస్సు నిర్వహించారు. జగిత్యాలకు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ ఫైనలియర్ విద్యార్థులు డి.చందన ,కె.శ్రీజ, ఎం.శ్రీజ, వి.శ్రీరూప, వి.అక్షిత శిక్షణలో భాగంగా కరీంనగర్ టిఆర్వికే ఆధ్వర్యంలో పలు అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. గ్రామ సమస్యల గుర్తింపు, పరిష్కారంపై చర్చించారు. వ్యవసాయానికి సంబం ధించి సామాజిక వనరుల మ్యాప్, టైమ్ లైన్స్ చార్ట్, బార్ చార్ట్, చపాతి పటం గీసి వాటి గురించి వివరించారు. గ్రామ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్ ,కార్యదర్శి సుమలత, వార్డు మెంబర్లు , రైతులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు “మెమోరీస్” పేరుతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి సరస్వతి మాతకు పూజ చేసి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తమ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని సూచించారు. రానున్న 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలు, నాటికలతో ఆకట్టుకోగా, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ ,సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి**



**సూర్య కొత్తపల్లి**

మన ప్రజాస్వామ్య దేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మన దేశ వజ్రాయుధం ఓటు హక్కు అని ఈ సువర్ణ అవకాశాన్ని అందరూ స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలని కొత్త పల్లి మాజీ ఉప సర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్త పల్లి మాజీ ఉప సర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి మాట్లాడుతూ ఓటు హక్కును ఉపయోగించి మనం మన పాలకులను ఎన్నుకునే గద్దె దించే అవకాశం ఉంది అది ప్రతి ఒక్కరు అభివృద్ధికి కృషి చేసే నాయకుడికి అవకాశం ఇవ్వాలని పట్టణాల అభివృద్ధికి కృషి చేసే వారికే వేయాలని కోరారు. ఓటు హక్కు ఎంత పవర్ ఉందో మనమందరం వంద శాతం వినియోగించుకున్నప్పుడే తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్, రిమాండ్..

**- 30 తులాల వెండి ఆభరణాలు రికవరీ..- వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్.**

**సూర్య బోయినపల్లి..**

**నిందుతుల వివరాలు**

A-1 కంచు శివ శంకర్, తండ్రి కృష్ణ, వయసు 20 సంవత్సరాలు, వృత్తి: మొబైల్ రిపేర్ షాప్‌లో పని,ముస్త్యాల గ్రామం, చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లా. A-2 సామల్ల బాలకిషన్, తండ్రి దేవయ్య, వయసు 30 సంవత్సరాలు, వృత్తి: టీ స్టాల్ నిర్వహణ, సంజీవయ్య నగర్, సిరిసిల్ల, ప్రస్తుతం వేములవాడ సుబాష్‌నగర్.

ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ... బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామానికి చెందిన కొంకటి తిరుపతి ఇంట్లో తేదీ 07.02.2026 తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి వెండి పూజా వస్తువులను దొంగిలించగా కొంకటి తిరుపతి బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎస్.ఐ



రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలంలో సాక్ష్యాల ఆధారంగా నిందుతులు సిద్దిపేట జిల్లా,చేర్యాల మండలం,ముస్త్యాల గ్రామనికి చెందిన కంచు శివ శంకర్ సంజీవయ్య నగర్, సిరిసిల్ల, ప్రస్తుతం వేములవాడ సుబాష్‌నగర్ చెందిన సామల్ల బాలకిషన్ గా గుర్తించడం జరిగిందని, వీరిని పట్టుకువడానికి బోయినపల్లి ఎస్.ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టగా సాంకేతికత ఆధారంగా నిందుతులను ఈరోజు కోదురుపాక చౌరస్తా వద్ద బస్సు కోసం వేచి ఉండగా అదుపులోకి



తీసుకొని వారి వద్ద 30 తులాల వెండి ఆభరణాలు, స్వాధీనం చేసుకొని రిమాండ్‌కి తరలించడాం జరిగిందన్నారు. త్వరితగతిన కేసు చేధించిన ఎస్.ఐ రమాకాంత్, ఫ్రింగర్ ప్రింట్ ఎస్.ఐ క్రాంతి, సిబ్బంది కోటి, లక్ష్మీనారాయణ, సుధాకర్, వెంకటేష్ లను వేములవాడ రూరల్ సి.ఐ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,గ్రామాలలో ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# యూరియాకు ఓటిపి నిబంధనలు ఎత్తివేయాలి

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య బోయినపల్లి..**

యూరియాకు ఓటీపీ నిబంధనలను ఎత్తివేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ రాష్ట్రంలో లేని నిబంధనలు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో పెట్టడం వలన రైతులు అయోమయానికి గురవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ చదువుకున్న వారికే అర్థం కావడం లేదని, చదువురాని రైతులకు ఎలా యూరియా బుక్ చేసుకుంటారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పునరాలోచన చేసి యూరియ కు ఓటీపీ నిబంధనలు ఎత్తివేయాలని దోసల చంద్రం ప్రభుత్వాన్ని కోరారు.



# ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డులు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటు వేసే ముందు అధికారులకు వ్యక్తి ధ్రువీకరణ సంబంధించిన కార్డులు చూపవలసి ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు. తప్పనిసరిగా ఓటరు తమ వెంట 18 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకటి అధికారులకు చూపితే సరిపోతుందని వారు తెలిపారు. అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు...

1. ఓటర్ గుర్తింపు కార్డు
2. ఆధార్ కార్డు
3. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు
4. ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్
5. కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
6. డ్రైవింగ్ లైసెన్స్
7. పాన్ కార్డు
8. ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బిసి కుల ధృవీకరణ పత్రాలు
9. భారతీయ పాస్‌పోర్టు
10. ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్
11. కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు
12. ఎంపి / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు
13. దివ్యాంగుల గుర్తింపు కార్డు
14. పట్టాదార్ పాస్ పుస్తకం
15. రేషన్ కార్డు
16. ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్,
17. స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు
18. ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు
19. ఓటర్ స్లిప్ తో పాటు పై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అన్నారు.




# పల్లిమక్త లో ఘనంగా దుర్గమ్మ బోనాలు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో దుర్గమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో తలపై బోనాలు ఎత్తుకుని ఆలయానికి చేరి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక హారతులు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, ఆలయ కమిటీ సమర్థవంతమైన ఏర్పాట్లతో కార్యక్రమం ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా సాగింది. గ్రామం సుఖశాంతులతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.



# బాధిత కుటుంబానికి ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా చెక్కు అందజేత

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలో గల కెడిసిసి బ్యాంక్ లో వీర్నపల్లి మండలం గర్జనపెల్లి కి చెందిన గజ్జల ఆనందం కుటుంబానికి ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన క్రింద మంజూరైన రూ.2 లక్షల చెక్కు ను బ్యాంక్ మేనేజర్ దేవరాజుమంగళవారం అందజేశారు. గజ్జల ఆనందం కెడిసిసి బ్యాంక్ కోనరావుపేట బ్రాంచ్ లో రూ.436తో పీఎంజేజేబీవై పాలసీ తీసుకుని గుండె పోటుతో మృతిచెందగా బాధిత కుటుంబానికి బీమా సొమ్ము రూ.2 లక్షల చెక్కును మృతుడి భార్య సుజాత కు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ దేవరాజు మాట్లాడుతూ... బ్యాంక్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు తప్పని సరిగా ప్రమాద బీమా, సాధారణ బీమా చేయించుకోవాలని సూచించారు. అలాగే పంట రుణాలు తీసుకున్న రైతులు తప్పని సరిగా పంట రుణాలు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. రెన్యూవల్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వం నుండి 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ రావు, బ్యాంకు సిబ్బంది విజయ్, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకుల్లో కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

**-ఆర్థిక అక్షరాస్యత ఐశ్వర్యాలకు రాచబాట... - వినియోగదారులకు యూనియన్ బ్యాంకు అవగాహన...**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి వినియోగదారుడు కేవైసీ(నో యువర్ కస్టమర్) తప్పనిసరిగా చేయించుకోవాలని రామగిరి ఎంపిడివో బద్రి శైలజ రాణి, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కొత్తర మురళి అన్నారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్-2026 పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి-09 నుండి 13వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం,వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్) ఆధ్వర్యంలో ప్రతి వినియోగదారునికి బ్యాంకు ఖాతా తెరవడానికి, నిర్వహించడానికి ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నారు.బ్యాంకు ఖాతా తెరవడానికి ఒక 'గుర్తింపు ప్రమాణపత్రం', ఇంకా 'చిరునామా ప్రమాణపత్రం తో పాటు ఇటీవల ఫోటోగ్రఫీ ఒకటి చాలు అని,మీ ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, వోటర్స్ ఐడెంటిటీ కార్డ్, పాస్పోర్ట్ లేదా ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్డు- గుర్తింపు ఇంకా చిరునామా ప్రమాణపత్రం, రెండిటికీ పనికొస్తుందని, ప్యాన్ కార్డ్ గుర్తింపు ప్రమాణపత్రం గా మాత్రమే పనికొస్తుందని, మీ ప్రస్తుత చిరునామా మీ బ్యాంక్ ఇవ్వబడిన అడ్రస్ ప్రూఫ్ ప్రకారంగా లేకపోతే, మీ కొత్త చిరునామా తెలియజేసేందుకు ఒక మామూలు స్పష్టీకరణ పత్రం, గుర్తింపు మరియు చిరునామా ప్రమాణపత్రాల లేకపోయినా కూడా మీ ఇటీవల ఫోటోగ్రఫీ ఇంకా సంతకంతో మీరు ఒక సేవింగ్స్ బ్యాంక్ 'లఘు ఖాతా' తెరవొచ్చని, రూ. 50,000 వరకు అకౌంట్ బ్యాలెన్స్, నెలకు రూ.10,000/- వరకు విత్ డ్రాల్స్, ఇంకా ఆర్థిక సంవత్సరానికి మొత్తంగా రూ.1 లక్ష వరకు క్రెడిట్స్ సదుపాయం చక్కగా పొందవచ్చని,మీ రిస్క్ ప్రొఫైల్ ని బట్టి బ్యాంక్ లకు 2, 8 లేదా 10 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే కేవైసీ వివరాలను తిరిగి ఖాయపరచవలసి ఉంటుందని తెలిపారు.




# మేకల మందపై చిరుత పంజా

**- రెండు మేకలు హతం - గ్రామంలో భయాందోళనలు**

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం మర్తన్‌పేట అటవీ ప్రాంతంలో చిరుత సంచరించడం కలకలం రేపింది. మేకల మందపై మంగళవారందాడి చేసిన చిరుత రెండు మేకలను హతం చేయడంతో గ్రామస్తుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ ఘటనలో బాధిత రైతు దేవయ్య కి సుమారు రూ.25 వేల నష్టం వాటిల్లినట్లు సమాచారం.సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని సూచించారు. చిరుత సంచారంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు.

# కలవచర్ల గ్రామంలో ఎంపిడిఓ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ స్పెషల్ డ్రైవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ఎంపిడిఓ బద్రి శైలజ రాణి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ శృతి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు త్రాగునీరు అందిం చడం కోసం నిలిచిపోయిన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు,పారిశుద్ధ్య , డ్రైనేజ్ పలు సమస్యల పైన సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.మిషన్ భగీరథ పనులు తొందరగా పూర్తి చేస్తామని ఏఈ శృతి హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం అతి తక్కువ సమయంలో అహర్నిశలు కష్టపడుతున్న సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి కి ఎంపిడిఓ బద్రి శైలజ రాణి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మరింత ఉత్సాహంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది,పాలకవర్గం, ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శ శిఖరమా....అభిమాన సంద్రమా....

-సాహో.... సంజయ్ -కార్యకర్తలపై మీకున్న ప్రేమ అదరహో...

- మున్సిపల్ ఎన్నికల్లో అన్నీ తానై బీజేపీ కార్యకర్తలను గెలిపించేందుకు శ్రమిస్తున్న వైనం...

- తెలంగాణ రాజకీయాల్లో 'టాక్ ఆఫ్ ది గ్రేట్ పొలిటికల్ వారియర్' గా మారిన బండి సంజయ్

- తనను గెలిపించిన కార్యకర్తల రుణం తీర్చుకునేందుకు సర్వశక్తులు ఒడ్డిన సంజయుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాజకీయాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తనదైన ముద్ర వేస్తూ సమకాలీన రాజకీయ నేతలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయాలంటే కార్యకర్తలను అవసరానికి వాడుకుని వదిలేయడమే ట్రెండ్ గా మారిన ఈరోజుల్లో బండి సంజయ్ అందుకు భిన్నంగా అడుగులు వేస్తూ కార్యకర్తలకు నిత్యం వెన్నంటి ఉంటున్నారు. తన గెలుపుకు కారణమైన కార్యకర్తలందరి రుణం తీర్చుకుంటున్నారు. కార్యకర్త జీవితాంతం కార్యకర్తగానే ఉండాలా? అనే ప్రశ్నకు 'నేటి కార్యకర్తే రేపటి లీడర్' అనే నినాదానికి చిరునామాగా మారారు.

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని కరీంనగర్ కార్పొరేషన్, వేములవాడ, సిరిసిల్ల, హుస్నాబాద్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా లెక్క చేయకుండా నూటికి 80 శాతం మంది నిఖార్సైన, నిబద్ధత కలిగిన కార్యకర్తలకే కార్పొరేటర్, కౌన్సిలర్ టిక్కెట్లు ఇచ్చారు. ఎన్నికలంటే గెలుపే అన్ని పార్టీలకు ప్రతిపాదిక. అధికారం లేనప్పుడు జెండా పట్టుకుని పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాల్లో పాల్గొనేది కార్యకర్తలే... తీరా ఎన్నికల టైమొచ్చేసరికి మాత్రం గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వడం అనే కారణంతో కార్యకర్తలను పక్కన పెట్టడం అన్ని రాజకీయ పార్టీల్లో తంతుగా మారింది. బండి సంజయ్ మాత్రం ఈ తంతును పూర్తిగా చెరిపేసే ప్రయత్నం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే గత పంచాయతీ ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా ఆర్ధిక వనరులను కూడా స్వయంగా సమకూర్చారు. అభ్యర్థుల గెలుపు బాధ్యతలను సైతం పూర్తిగా తన భుజాన వేసుకున్నారు. ఫలితంగా తన పార్లమెంట్ పరిధిలో 108 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుని రికార్డు సృష్టించారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున లీడర్లు బీజేపీలో చేరేందుకు యత్నించినా వాళ్లకు టిక్కెట్లు ఇచ్చేందుకు మాత్రం బండి సంజయ్ ససేమిరా అన్నారు. పార్టీ కోసం కష్టపడి ఏళ్ల తరబడి పనిచేసిన కార్యకర్తలకే పెద్ద పీట వేశారు. నూటికి 80 శాతం మంది కట్టర్ కార్యకర్తలకే కార్పొరేటర్, కౌన్సిలర్ టిక్కెట్లను కేటాయిం చడమే కాకుండా వారిని గెలిపించే బాధ్యతలను పూర్తిగా తన భుజానా వేసుకుని ఎన్నికలను ఒంటి చేత్తో నడిపించారు.



బీజేపీ పక్షాన పోటీ చేసిన అభ్యర్థుల్లో 90 శాతం మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే. రాష్టంలో ఎన్నడూ అధికారంలో లేకపోవడం, ఆయా అభ్యర్థులు సైతం ఎన్నడూ అధికారిక పదవుల్లో కూడా లేకపోవడంతో వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. కుటుంబ నిర్వహణే కష్టంగా ఉన్న అభ్యర్థుల కుటుంబాలు చాలా ఉన్నాయి. అలాంటి వారందరికీ ఎన్నికలకు అవసరమైన ఆర్ధిక సాయాన్ని కూడా స్వయంగా బండి సంజయ్ అందించారు. కొంత మంది అభ్యర్థులకు నామినేషన్ పత్రాలకు అవసరమైన డిపాజిట్ సొమ్మును కూడా బండి సంజయ్ పంపించడం గమనార్హం. గెలుపు వాతావరణాన్ని సృష్టించేందుకు అభ్యర్థుల పక్షాన డివిజన్లలో పెద్ద ఎత్తున స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు, సభలు నిర్వహించారు. అందుకయ్యే ఖర్చునంతా బండి సంజయ్ భరించారు. అట్లాగే అభ్యర్థుల పేరిట కరపత్రాలను స్వయంగా ప్రింట్ చేయించి పంపించారు. అట్లాగే కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికి తాను ఎంతగా క్రుషి చేశానో చెబుతూ... కేంద్రం నుండి తెచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధి వివరాలతో బుక్ లెట్ ను రూపొందించి ఇంటింటికీ పంపిణీ చేయించి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నికల ప్రచార వ్యవధి తక్కువగా ఉండటంతో పొద్దున్నే 6 గంటలు మొదలు రాత్రి 10 గంటలదాకా కార్యకర్తల గెలుపు కోసం గల్లీ గల్లీలోనూ తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రచార సమయం ముగిసిన తరువాత సైతం పోల్ మేనేజ్ మెంట్, మరుసటి రోజు పార్టీ కార్యక్రమాల నిర్వహణపై కసరత్తు చేశారు. అదే సమయంలో అభ్యర్థులు ప్రచారం ఎట్లా ఉంది? వారు ఎక్కడ వెనుకబడ్డారు? ప్రత్యర్థుల ఎత్తుగడలు ఏమిటి? అనే అంశాలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ బీజేపీ అభ్యర్థులను అలర్ట్ చేస్తూ వారు పోటీ చేసే డివిజన్లలో, మున్సిపల్ వార్డుల్లో బీజేపీ గెలుపు తథ్యం అనే వాతావరణం కల్పించడంలోనూ బండి సంజయ్ అలుపెరగకుండా పనిచేశారు. బండి సంజయ్ పడుతున్న తపన, చెమటోడుస్తున్న తీరును చూసి సొంత పార్టీ నేతలే కాదు, ప్రత్యర్థి పార్టీల నాయకులు సైతం నివ్వెర పోతున్నారు. కార్యకర్తలపట్ల ఇంతటి ప్రేమ, బాధ్యత కలిగిన లీడర్ ను మేము ఇంతకు ముందెన్నడూ చూడలేదు... ఇక భవిష్యత్తులోనూ చూస్తామనే నమ్మకం లేదు"అని ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలే ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. బండి సంజయ్ పడుతున్న కష్టాన్ని చూసి ప్రజలు సైతం 'శభాష్ సంజయ్"అంటూ అభినందిస్తున్నారు. ఇక బీజేపీ కార్యకర్తల సంగతి చెప్పనక్కర్లేదు...'సాహో సంజయన్న...నీవే మాకు అండా దండా...మీ వెంట మేమంతా"అంటూ కొనియాడటం విశేషం.



## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించుకోవాలి

- డైరెక్టర్(ఈఅండ్ఏం) ఏం.తిరుమలరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించు కోవాలని డైరెక్టర్ (ఇఅండ్ఎం) మోకాళ్ళ తిరుమల రావు సూచించారు.



మంగళవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని డైరెక్టర్ (ఇఅండ్ఎం) మోకాళ్ళ తిరుమలరావు సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పుష్ప గుచ్ఛన్ని అందజేసి స్వాగతం పలికారు.అనంతరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించ డానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.తదుపరి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనులపై చర్చించారు. వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు త్వరగా పూర్తి చేసి, లాంగ్ వాల్ నుండి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం జూ2, చీ2 ఫ్లషింగ్ ప్లాంట్స్ లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, మేనేజర్ పెంచలయ్య, సర్వే అధికారి హన్మండ్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో శతచండీ పురశ్చరణ అతిరుద్ర మహాయాగం..

- యాగంలో పాల్గొన్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ హరిహర దేవాలయంలో శత చండి పురచ్ఛరణ పూర్వక అతిరుద్ర మహాయాగంలో భాగంగా కాశీ విశ్వనాథ మందిర్ ప్రధాన



అర్చకులు శ్రీకాంత్ జోషి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో లోకకల్యాణం జరగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి ఆటంకాలు లేకుండా వేములవాడ రాజన్న ఆలయ విస్తీర్ణ, అభివృద్ధి పనులు జరగాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ మాజి జడ్పీటీసీ నర్సయ్య గౌడ్ లు పాల్గొని మొక్కులు చెల్లించుకోగా,వారిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వ్యాసో ఝుల రాధాకృష్ణ శర్మ,రామశర్మ, సుదర్శన శర్మ ఆలయ కమిటీ చైర్మన్ పాపారావు వైస్ చైర్మన్ జోగు సురేష్ ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులు నాయకులు దయాకర్ రావు కృష్ణమూర్తి గౌడ్ దుబాసిరాజు రమేష్ మాజీ ఎంపీటీసీ అంజయ్య చింతల కృష్ణయ్య వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లన్న గుడికి విరాళాలు ఇచ్చిన ఎన్నారై బ్రదర్స్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి దేవాలయానికి మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ బ్రదర్స్ మర్రి శ్రీనివాస్, మర్రి సాయి ఇద్దరు అన్నదమ్ములు కలిసి దుబాయ్ నుండి 50,116/- వారి తండ్రి మర్రి లింగారెడ్డికి పంపగా లింగారెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం రోజున పట్టి డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కత్తి తిరుపతి మాట్లాడుతూ మల్లన్న స్వామి గుడి నిర్మాణంలో మర్రి లింగారెడ్డి కుటుంబ సభ్యులు భాగస్వామ్యం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ స్వామి వారి కృపాకటాక్షములు వారిపై ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో గుగ్గిల గంగాధర్ పులి నారాయణ గౌడ కులస్తులు కమిటీ సభ్యులు ఉన్నారు.

